




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 1, జూలై, 2025




# రాష్ట్రంలో సైకో పాలన నడుస్తుంది..

- అరెస్టులతో నెలకొన్న ఉద్రిక్తతలు
- వనమా వెంకటేశ్వరరావు, రాఘవ అరెస్టులతో పాల్వంచను దిగ్బంధించిన కార్యకర్తలు
- పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తతలు





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్) - సీతారామ ప్రాజెక్టు సాగు నీళ్ళను కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రాంతాలకు అందించాలనే డిమాండ్ తో కొత్త గూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలతో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఛలో పూసుగూడెం కార్యక్రమాన్నిసోమవారం తలపెట్టారు. వందలాదిమంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఉదయం నుండి వనమా గృహానికి చేరుకున్నారు.వనమా గృహం నుండి బయలుదేరిన నిరసన ప్రదర్శన పాల్వంచ, దమ్మపేట సెంటర్ నుండి పూసుగూడెంకు బయలుదేరింది. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు నేతృత్వంలో వందలాది మంది కార్యకర్తలు వెళ్తుండగా ఆ కార్యక్రమం చేయడానికి అనుమతులు లేవని భారీగా తరలి వెళ్తున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు.దీంతో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది.పోలీసులు అడ్డగించిన వనమా రాఘవ ఆధ్వర్యంలో ప్రతిఘటించి, వారిని దాటుకుని సుమారు 1కి.మీ పాదయాత్ర ద్వారా నిరసన ప్రదర్శన సాగించారు.

2లో

## భయభ్రాంతులకు గురి చేస్తున్న కోతుల గుంపు



- కోతుల వల్ల నష్టం జరగని ఇల్లు లేదు
- తిరుగుబాటుకు సిద్ధమవుతున్న కోతుల గుంపు
- ప్రాణాపాయం కూడా పొంచి ఉందని ఆందోళన
- రాజీవ్ నగర్ లో బీభత్సం



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : సత్తుపల్లిలో కోతుల బెడద పెరిగింది. దీంతో కుటుంబాలు బెంబేలెత్తిపోతున్నాయి. గట్టిగా గద్దిస్తే తిరుగుబాటుకు సిద్ధమవుతున్నాయి.. తలుపులు తెరిచి ఉంటే చాలు లోపటికి వచ్చి బీభత్సం సృష్టిస్తున్నాయి. షాపుల్లో వేలాడదీసి ఉండే తినుబండారాలు ఎత్తుకు వెళ్లి చెల్లా చెదురు చేస్తున్నాయి. పళ్ళ మొక్కలు, కూరగాయ చెట్లను పీకి పారేస్తున్నాయి.రోడ్లపై తిరగాలంటే ప్రాణం గుప్పెట్లో పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది.ముఖ్యంగా వారం రోజులుగా మున్సిపాలిటీలోని రాజీవ్ నగర్ లో కోతులు జరిపి బీభత్సం అంతా ఇంతా కాదు.. కుటుంబాలు బెంబేలెత్తిపోతున్నాయి.మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించకపోతే ప్రాణనష్టం కూడా జరిగే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

హిమామ్ నగర్ దగ్గర ఘటన



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం హిమాంనగర్ గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ద్విచక్ర వాహనాన్ని అశోక్ లేలాండ్ వాహనం ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న బత్తుల రాజేష్ (30) ఇమ్మడి రఘుపతి (51) మృతి చెందారు. ఏన్కూర్ నుంచి జూలూరుపాడు వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని, జూలూరుపాడు నుంచి ఏన్కూరు వైపు వస్తున్న అశోక్ లేలాండ్ వాహనం హిమాంనగర్ గ్రామ సమీపంలో ఢీకొట్టింది.

2లో



## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారులు హాజరు కావాలి
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జూన్ -30 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

7లో

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

మొదటి పేజీ తరువాయి



ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న రాజేష్, రఘుపతిలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వీరిని 108 వాహనం ద్వారా ఖమ్మం హాస్పిటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇమ్మడి రఘుపతి కొత్తగూడెం లో హెూంగార్డుగా పనిచేస్తున్నారు. బత్తుల రాజేష్ కొత్తగూడెం ఎంఈఓ కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ గా పని చేస్తున్నాడు. ఇరువురి మృతితో రెండు కుటుంబాలు శోకసంద్రంలో మునిగాయి. రఘుపతి కొనిజర్ల మండలం, పల్లిపాడు గ్రామానికి చెందిన వారు కాగా, రాజేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, అంకంపాలెం గ్రామానికి చెందిన వాడు.

# పంట మార్పిడి పాటిస్తే రైతుల ఆదాయం పెరుగుతుంది

### మండల వ్యవసాయ అధికారి శివ రామ ప్రసాద్

**అశ్వారావుపేట, సూర్య రూరల్ (మేజర్ న్యూస్) –** పంట మార్పిడి పాటిస్తే రైతుల ఆదాయం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శివ రామప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ పొలాల్లో ఒకే పంటని మళ్లీ మళ్లీ వేయడం ద్వారా భూమిలో మార్పులు సంభవిస్తాన్నారు. అందుకే వ్యవసాయ శాస్త్రవేత్తలు పంట మార్పిడి పాటించాలని సూచిస్తారని అన్నారు. ఇలా చేస్తే ఆదాయం కూడా పెరుగుతుందని చెబుతుంటారు. వాస్తవానికి ఈ సంప్రదాయ వ్యవసాయ పద్ధతిని మోనోకల్చర్ అంటారు. ఇప్పటికీ చాలామంది రైతులు ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారన్నారు. దీనివల్ల నష్టాలే కానీ లాభాలు ఉండవు. అందుకే పంటమార్పిడి చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. పంట మార్పిడి అంటే నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, నేలలోని పోషకాలను వృద్ధి చేస్తున్నదన్నారు. ఒక రైతు ప్రతి సంవత్సరం అదే పంటను అదే ప్రదేశంలో పండిస్తే ఎటువంటి ఫలితం ఉండదని. అతను నిరంతరం నేలలోని పోషకాలను వెలికితీస్తాడు. ఇలా చేయడం వల్ల నేల నిస్సారంగా మారుతుంది. తెగుళ్ళు, వ్యాధుల ప్రభావానికి తట్టుకోలేదు. దిగుబడి తక్కువగా వస్తుంది. ఈ రకమైన వ్యవసాయం వల్ల కీటకాలు, వ్యాధులను దూరం చేయడానికి రసాయన ఎరువులు, పురుగుమందుల వాడవలసి ఉంటుందన్నారు. అదే పంట మార్పిడి అయితే ఆ అవసరం ఉండదని. అంతేకాదు సహజసిద్ధమైన పోషకాలు నేలలోకి తిరిగి రావడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

# పదవీ విరమణ పొందిన సీనియర్ పర్సనల్ అధికారి

### సన్మానించిన పర్సనల్ విభాగం




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ లో సుమారు 35 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో వివిధ గనులు, డిపార్ట్మెంట్స్ లో పనిచేసి ప్రస్తుతం పర్సనల్ డిపార్ట్మెంట్ వెల్ఫేర్ వింగ్‌లో కమ్యూనికేషన్ ఆఫీసర్ గా పనిచేస్తూన్నా సీనియర్ పర్సనల్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయనను జిఎం కవితా నాయుడు, జిఎం జి.వి.కిరణ్ కుమార్ , వెల్ఫేర్, ఏఈపిఏటిబి సెల్, ఆర్‌సి, ఐఆర్, పిఎం, ఈఈ సెల్,ఈఆర్‌పి, కమ్యూనికేషన్, స్పోర్ట్స్, సిపిఆర్ఎంఎస్ విభాగాల డిజిఎం(పర్సనల్) లు, డివై.పిఎం లు, సీనియర్ పిఓలు, ఇతర అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ల సిబ్బంది పూల మాలలతో, శాలువాలతో జ్ఞాపికలతో ఘనముగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవీ విరమణగావిస్తున్న సీనియర్ పర్సనల్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు పర్సనల్ డిపార్ట్మెంట్, సింగరేణి సంస్థలో తను పనిచేసిన విభాగాలలో అంకిత భావముతో పనిచేశారని తెలుపుతూ వారి శేష జీవితం ఆయురారోగ్యలతో, సుఖ సంతోషాలతో గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, కేసా నారాయణ రావు, పి.వేణు గోపాల రావు, వైవిఎల్ వర ప్రసాద్, ఎస్.వేంకటేశ్వర రావు, బి.రాజ గోపాల్, బి.శివ కేశవ రావు డివై.పిఎం లు వి.అనిల్ కుమార్, కే.ప్రవీణ్ కుమార్, కే.శివ కుమార్, కే.సంతోష్ కుమార్ , జి.నాగేశ్వర రావు, కే.సునిల్ కుమార్, సీనియర్ పిఓ లు సీనియర్ పిఓ గౌస్ పాష, ఎం.శ్రీనివాస్, డివై.ఎఫ్ఎం ఈ.రమేష్, అకౌంట్స్ ఆఫీసర్ జే.వి.ఎస్.రామా రావు, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సైకో పాలన నడుస్తుంది..








మొదటి పేజీ తరువాయి

వనమా రాఘవ ను అరెస్టు చేసి పోలీసులు జీపు పై ఎక్కించగా, వందలాదిమంది బిఆర్ఎస్ కార్యకర్తలు పోలీసు వాహనంకు ఎదురుగా నిలబడి, వనమా రాఘవులు విడుదల చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, రాఘవేంద్రరావులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సీతారామ ప్రాజెక్టు 70% పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు కూడా పూర్తి చేయడం చేతకాదాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రాజెక్టు పనులు పూర్తి చేయడం చేతకాకపోతే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు రాజీనామా చెయ్యండని డిమాండ్ చేశారు. ప్రజలను గాలికి వదిలేసి దోచుకునే పనిలోనే కాంగ్రెస్ వారు ఉన్నారని విమర్శించారు. ముగ్గురు మంత్రులు ఉన్న భద్రాద్రి జిల్లాకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. రైతుల తరుపున మాట్లాడితే అక్రమ అరెస్టులు చేస్తారా అంటూ నిలదీశారు. బిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉంటే కాంగ్రెస్ పరిపాలనలో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులకు బిఆర్ఎస్ పార్టీ భయపడే కాదని, ప్రజల తరుపున నిలబడుతామని పేర్కొన్నారు. వెంటనే భద్రాద్రి జిల్లాకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొలుత పోలీసులు అరెస్టు చేయడం నిరసిస్తూ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బిఆర్ఎస్ జిందాబాద్, మాజీ మంత్రి వనమా నాయకత్వం వర్ధిల్లాలి, రాఘవేంద్రరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేయడం జరిగింది.

# ఏజెన్సీ ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### ఐటిడిఏ పిఓ రాహుల్



**దుమ్ముగూడెం, సూర్య(మేజర్ న్యూస్) –** ఏజెన్సీలోని ఆదివాసి ప్రజలు ఉచితంగా నిర్వహించిన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచిత నేత్ర చికిత్స సేవలను సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏజెన్సీ ప్రజల కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మారుతి నర్సింగ్ లైన్స్ క్లబ్ భద్రాచలం పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఐటిడిఏ పి ఓ రాహుల్ ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏజెన్సీలోని మారుమూల ఆదివాసులకు ఎంతో ఉపయోగకరమని ఏజెన్సీలో అనేక రకాల వ్యాధులతో ఆదివాసి ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడానికి ముందుకు వచ్చిన వారిని అభినందిస్తూ మరిన్ని సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం శిబిరం నిర్వహించిన డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ ఐటీడీఏ భద్రాచలం వారి సహాయ సహకారాలతో నిర్వహించగలిగామన్నారు. ఈ శిబిరంలో 219 మందికి కంటి చూపు తక్కువ ఉన్నవారిని పరీక్షించి 142 మందికి ఆపరేషన్ కొరకు నిర్ధారించామని, 40 మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చైతన్య డిప్యూటీ డిఎంహెచ్ఓ, వై సూర్యనారాయణ, జగదీష్ లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్, నక్క వెంకన్న, యాదవ్, ఎం సిద్దార్థ రెడ్డి, యుగంధర్, రాము, పుష్పగిరి, కంటి ఆసుపత్రి ప్రతినిధులు, మారుతి కళాశాల విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

### ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించాలి..

### ఆదివాసి ఐక్యవేదిక నాయకులు పిలుపు



**దుమ్ముగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవ నాటికి మండలంలోని ములకపాడు కేంద్రంలో విగ్రహ ఏర్పాటుకు ఆదివాసి ప్రజానీకం అందరూ సహకారం అందించి ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆదివాసి ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని నడికుడి వి.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో తెల్లం హరికృష్ణ అధ్యక్షతన ఆదివాసి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొమరం దామోదర్ రావు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసుల ఆరాధ్య దేవుడు కొమరం భీం విగ్రహ ఏర్పాటుకు ఆదివాసులందరూ ముందుకు రావాలని కోరారు. ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం విగ్రహం ఏర్పాటు చేసుకొని ఆదివాసి దినోత్సవం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు. విగ్రహ ఏర్పాటుకు నిర్ణయించిన కమిటీ ఆ నాటికల్లా విగ్రహ ఏర్పాటు పూర్తయ్యే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కుంజ శ్రీనివాస్, కోర్సా నరేష్ ,కారం రమేష్, అపక శ్రీనివాస్ ,కుర్సం రవి, కారం నవీన్ ,సుబ్బారావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణం ఆపేయాలి

### అడిషినెల్ కలెక్టర్ ను కలిసిన దమ్మపేట నాయకులు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక బస్టాండ్‌లో చేపడుతున్న పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని ఆపేయాలని స్థానిక నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులు ప్రైవేట్ వ్యక్తులకు పెట్రోల్ బంక్ ఏర్పాటుకు లీజుకు ఇచ్చిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలో బస్టాండును పూర్తిగా లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే పెట్రోల్ బంకు ఏర్పాటుకు సంబంధిత అధికారులు పూనుకుంటున్నారని అడిషనల్ కలెక్టర్‌కు తెలిపారు. అదనపు కలెక్టర్‌ను కలిసిన వారిలో మండల కాంగ్రెస్



సీనియర్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, చిన్న శెట్టి యుగంధర్, టిడిపి మండల అధ్యక్షులు ఎండి వలీ పాషా, కక్కిరాల రమేష్, చిన్న శెట్టి సత్యనారాయణ, గ్రామ పెద్దలు అత్యం వెంకటేశ్వరరావు,తదితరులు ఉన్నారు.

సూర్య

మంగళవారం 1, జూలై, 2025

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో హెచ్ఎం శోభకుమారి సేవలు అమోఘమైనవి..



దుమ్ముగూడెం, సూర్య(మేజర్ న్యూస్)- విద్యార్థులను ఉన్నతంగా రాణించేందుకు ఉపాధ్యాయురాలు శోభాకుమారి పాఠశాలకు అందించిన సేవలు అమోఘమని దబ్బూ ఎల్ రేగుబల్లి గ్రామస్తులు, యువత ఆమెను అభినందించారు. సోమవారం మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలోని సిఎస్ఐ పాఠశాలలో జరిగిన శోభకుమారి పదవి విరమణ వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సన్మాన సభకు పాఠశాల పరిధిలోని జడ్పీహెచ్ఎస్, ఎంపీపీ స్కూల్, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం శోభకుమారి పలువురు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు గౌరవించి పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకు నైతిక విలువలు దృష్టి పెట్టడమే కాకుండా విద్యార్థులకు మానవిత దృక్పథంతో ఆత్మవిశ్వాసాన్ని నేర్పిన ఆదర్శ ఉపాధ్యాయురాలుగా గుర్తింపు పొందారని ఆమె సేవలు ఈ పాఠశాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని గుర్తు చేసుకుంటూ కొనియాడారు. అంకితభావంతో పనిచేసి విద్యార్థుల, పాఠశాల ప్రగతికి కృషి చేసిన ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు యువత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జేఏసీ ఆధ్వర్యంలో ఇల్లందు జిఎంకు సమ్మె నోటీస్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన నోటీసును సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కృష్ణయ్య కు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నబి, టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి భానోత్ రామ్ సింగ్ లు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా, సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయాలని, కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని ఎనిమిది గంటల పని అమలు చేయాలని, సమ్మె హక్కును కాపాడాలన్నారు. కార్మికులు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ,ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు సబ్ జైలును సందర్శించిన జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సోమవారం స్థానిక సబ్ జైలును సందర్శించారు. అనంతరం పలు రికార్డులు తనిఖీ చేసి ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు.పరిశుభ్రత పాటించాలని,ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు సబ్ జైల్ సూపరింటెంట్ ఎన్. చంద్రశేఖర్, సబ్ జైల్ సిబ్బంది కె. శ్రీనివాస్ సాంబ, శాంతి స్వరూప్, టి నవీన్, లీగల్ ఎయిడ్ న్యాయవాది,కీర్తి కార్తీక్ , కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



కొత్తగూడెం ఆర్సి,సూర్య (మేజర్న్యూస్)- ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యను ఒక వ్యాపారంగా మార్చేస్తూ నిభంధనలకు విరుద్ధంగా పాఠశాలలోనే యూనిఫామ్స్, బుక్స్ అమ్ముతున్నా, ప్రభుత్వ నిభంధనలను పూర్తిగా కాలరాస్తు పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల నుండి అక్రమంగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల వారు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, అంతే కాకుండా నిభంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్న విద్యాశాఖ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ, యాంటి కరప్షన్ బ్యూరో ద్వారా ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి ప్రైవేటు పాఠశాలలపై, వారికి సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై జేబీపీ పార్టీ తరుపున త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధిస్తాం - బహుజన సంఘాలు





కొత్తగూడెం ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)- భారత రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా ప్రస్తుత రాజకీయాలు జరుగుతున్నాయని బహుజన సంఘాలు పేర్కొన్నాయి. ఆదివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని తాండ్ర వెంకటేశ్వర్లు, భూపతి శ్రీనివాస్, చదలవాడ సూరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులతో పాటు పలు సంఘాలు నాయకులు మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో దశాబ్దంపైగా పాలకుల పరిపాలన పరిశీలిస్తే సమైఖ్యాంధ్రాలో బీసీలకు జరిగిన అన్యాయమే మళ్లీ పునరావృతం అవుతోందన్నారు. తెలంగాణలో మళ్లీ సంపన్న వర్గాలే రాజ్యమేలుతున్నాయని బడుగు, బలహీన వర్గాలను యాచించే స్థాయికి పరిమితం చేశారన్నారు. 78 ఏళ్ల స్వతంత్ర్య భారత వనితకు ఇదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, సంక్షేమ పథకాలను ఎరవేస్తున్నారని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో దామాషా వాటా దక్కకుండా కుట్రలు చేస్తూ బీసీలను పేదరికంలో నెట్టేస్తున్నారని చెప్పారు. 70 ఏళ్ల నుంచి అన్ని రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తూ వస్తున్నాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, స్థానిక సంస్థలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల పట్ల తమ విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని కోరారు తెలంగాణలో త్వరలో జరగనున్న గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టపరమైన రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా కుల గణన పేరిట రాజకీయ పార్టీలు వారికి అనుగుణంగా బీసీలను పావులుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర రావు, మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిపిఐ నాయకులు జర్పుల ఉపేందర్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు కురిమెళ్ల శంకర్, 27 వార్డు మాజీ కౌన్సిలర్ ప్రసాద్, న్యాయవాదులు సాధిక్ పాషా, అనుదీప్, సీపీఎం పార్టీ లిక్కి బాలరాజు, కాపు కృష్ణ, రమేష్, నవతన్, బీసీ నాయకురాలు సింధు తపస్వి, తదితర బహుజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బస్టాండ్లో పెట్రోల్ బంక్ నిర్మాణం చేస్తే సహించేది లేదు..

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పండూరి వీరబాబు



దమ్ముపేట, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో ప్రజల సౌకర్యం కోసం 40 సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టిన బస్టాండ్ ఆవరణంలో పెట్రోల్ బంకు నిర్మాణానికి ఆర్టీసీ అధికారులు ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడం పట్ల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పండూరి వీరబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శిధిలావస్థకు చేరిన బస్టాండ్ ను అభివృద్ధి చేసి, బస్సులు నడపలేని అధికారులు ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఎలా ఇచ్చారని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. బస్టాండ్ను పూర్తిగా మూసివేసేలా పెట్రోల్ బంకును నిర్మాణం చేసి మండల కేంద్రంలో బస్టాండ్ను లేకుండా చేయాలనుకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని సిపిఐ ఎంఎల్ పార్టీ మాస్ లైన్ తరపునుండి ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. మండల కేంద్రంలో బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణం రగడ జరుగుతున్న పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేసిన సంబంధిత మండల అధికారులు, పట్టీ పట్టనట్లు వివరించడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బస్టాండ్ ఆవరణలో వ్యాపారస్తులకు దుకాణాలకు ఆర్టీసీ అధికారులు లీజులకు ఇచ్చి వారి లీజు సమయం గడవకముందే హడావుడిగా ఖాళీ చేయించి పెట్రోల్ బంకు ఏర్పాటుకు ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చారని ఇటువంటి దుర్మార్గమైన చర్యలను చేపట్టి చిన్నపాటి వ్యాపారస్తుల పొట్ట కొట్టారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇకనైనా బస్టాండు ఆవరణలో పెట్రోల్ బంకు నిర్మాణం ప్రయత్నం మానుకొని సంబంధిత ఆర్టీసీ అధికారులు బస్టాండ్ ను అభివృద్ధి చేసి అన్ని బస్సులు బస్టాండ్ లోకి వచ్చేలా కృషి చేయాలని లేనిపక్షంలో సమస్య పరిష్కారానికై సిపిఐ ఎంఎల్ పార్టీ నుండి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకుడు పండూరి వీరబాబు తో పాటు స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్ముపేట,సూర్య(మేజర్ న్యూస్)- మండలపరిధిలోని నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులుగా, టిఎస్పిఆర్టియు స్టేట్ సెక్రటరీగా విశిష్ట సేవలు అందించిన పాలా సత్యనారాయణ రెడ్డి సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ వేడుకలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని వారిని ఘనంగా సన్మానించి



శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్ని కేసులు పెట్టిన అదిరేది.. బెదిరేది లేదు



**ప్రజల సమస్యలపై మాట్లాడితే అక్రమ అరెస్టులా ??**

**జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇచ్చేవరకు పోరాడుతాం**

**రాష్ట్రంలో పోలీస్ రాజ్యాంగం నడుస్తుంది**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు నీళ్ళను జిల్లా స్థానిక రైతాంగానికి ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా ప్రశ్నిస్తూ వెంటాడుతూనే ఉంటామమని బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పేర్కొన్నారు.కొత్తగూడెం జిల్లా నుండి పారుతున్న సీతారామ ప్రాజెక్టు సాగు నీళ్ళను స్థానికంగా ఉన్న వ్యవసాయ సాగునీళ్లు అందించాలనే డిమాండ్ తో సోమవారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు చేపట్టిన "కాంగ్రెస్ ప్రభుత్వానికి పిండప్రదానం-చలో పూసుగూడెం" కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో పాల్వంచలో కుంటినాగులగూడెం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఆ కార్యక్రమం చేయడానికి అనుమతులు లేవని భారీగా తరలి వెళ్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు సాగు నీళ్ళను స్థానికంగా ఇవ్వకుండా, ఇక్కడి రైతంగానికి అన్యాయం చేస్తూ ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకెళ్తున్న ముగ్గురు మంత్రులు భద్రాద్రి జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన గిరిజన బడుగు బలహీనత ప్రజలకు ద్రోహం చేస్తున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు పనులు 70% బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే పూర్తి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో స్నేహపూర్వక వాతావరణం ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ అరెస్టులు చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలని ప్రధాన ప్రతిపక్షంగా ప్రజానీకం గొంతుకగా అడగటం తప్పా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రజల సమస్యలపై మాట్లాడితే అక్రమ అరెస్టులకు పాల్పడుతూ పబ్బం గడుపుతున్నారు. ఎన్ని కేసులు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అదిరేది బెదిరేది లేదు. ప్రజల ద్వారా ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజలకు జవాబుదారితనంగా ఉండే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వెంటాడుతూనే ఉంటామన్నారు. రైతురుణమాఫీ, రైతు భరోసా గురించి రైతులు, మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, గురుకుల గురించి విద్యార్థులు నేరుగానే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతా మహా లక్ష్మి, అన్ని నియోజకవర్గాల ముఖ్య నాయకులను, మాజీ ప్రజాప్రతినిధులను, అనుబంధ సంఘాల జిల్లా నాయకులను, మండలాల అధ్యక్షులను, తెలంగాణ ఉద్యమకారులను, కార్యకర్తలపై రాజకీయ కక్షతోనే కేసులు పెట్టారని మండిపడ్డారు.







## ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్







**ఆసుపత్రి సూపరిండెంట్ హర్షవర్ధన్‌కు పలు సూచనలు**

**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రి సూపర్డెంట్ హర్షవర్ధన్‌కు సిబ్బందికి పలు సూచనలు చేశారు.హాస్పిటల్ ఆవరణలో ఉన్న బర్త్ వెయిటింగ్ రూమ్స్ స్పెషల్ రూమ్స్ గా రీ మోడల్ చేయడానికి ప్రతి పాదాలను పంపమన్నారు. హాస్పటల్లో ఉన్న లోతట్టు ప్రాంతాలలో వీలైనన్ని ఇంకుడు గుంతలు మున్సిపాలిటీ సహాయంతో ఏర్పాటు చేయమన్నారు. లోతట్టు ప్రాంతాలు సింగరేణి సహాయంతో మట్టితో లెవెల్ చేయించమన్నారు. హాస్పటల్లో ఉన్న డెంటల్ సర్వీసెస్‌ని పేషెంట్స్‌కు అత్యంత ఖర్చుతో కూడుకున్న రూట్ కెనాల్ ట్రీట్మెంట్ ఇల్లందులో ఏర్పాటు చేయటానికి ఎస్టిమేషన్ పంపమన్నారు. హాస్పటల్లో ఉన్న శానిటేషన్ లైనింగ్ టాప్స్ రిపేర్ కొరకు ఎస్టిమేషన్ పంపమన్నారు. ఇన్ పేషంట్స్ అటెండర్స్ కొరకు ఒక వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపమన్నారు. హాస్పటల్లో పురుషులకు, స్త్రీలకు సంబంధించి ఓపి టికెట్ కౌంటర్లు, ఫార్మసీ దగ్గర కూడా మేల్ అండ్ ఫిమేల్ కౌంటర్స్ వేర్వేరుగా ఏర్పాటు చేయడానికి ప్రతి పాదాలను పంపమన్నారు. హాస్పటల్లో ఉన్న చిన్న పిల్లల వారు, జనరల్ వార్డ్‌ను సందర్శించి పేషంట్స్ బాగోగులు తెలుసుకున్నారు. హాస్పిటల్ శానిటేషన్, పేషంట్ లకు నిరంతరాయంగా సేవలు అందిస్తున్న హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు పాల్గొన్నారు.

## నందమూరి వీర్రాజు దశదినకర్మలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన మండల పరిధిలోని సాయన్నరావుపాలెం గ్రామానికి చెందిన నందమూరి వీర్రాజు దశదినకర్మ కార్యక్రమం సోమవారం కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొని వీర్రాజు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడు కుటుంబ సభ్యులను ఓదార్చారు కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మేమున్నామంటూ భరోసా కలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మరియు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ నాయకులు దారా యుగంధర్, మండల నాయకులు జలగం వాసు బాబు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, ఉద్యమ నాయకుడు ఏసుబాబు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, నాయకపోడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, యాదవ సంఘం నాయకులు పాకనాటి శ్రీనివాసరావు, కూకలకుంట కిషోర్, కూకలకుంట రవి,వెంపటి భరత్, తాళ్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పోడు పట్టాలు అందిస్తాం..

**భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్**





**దుమ్ముగూడెం, సూర్య, (మేజర్‌న్యూస్) -** అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు అందిస్తామని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుమ్ముగూడెం మండలం పెదనలబల్లి గ్రామానికి చెందిన 70 మంది పోడుభూమి పట్టాలు రాని రైతులు ఎంఎల్ఏ కలిశారు. వారి సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే భద్రాచలం ఐటీడీఏ పిఓ నిర్వహించిన దర్బార్ రైతులను తీసుకువెళ్లి పిఓతో సమస్యను వివరించారు.త్వరలోనే వారందరికీ పోడు పట్టాలు మంజూరు చేస్తామని పిఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మట్ట శివాజీ శేఖర్, పాయం వెంకటేష్, తెల్లం వెంకటేష్, రైతులు రాణి, బాలమ్మ, సత్యవతి, రమణ, నాగేశ్వరరావు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్ టీయూసి బ్రాంచ్ సెక్రటరీ సైమన్ పదవి విరమణ

**ఘనంగా సన్మానించిన ఐఎన్‌టీయూసి నాయకులు**




**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్‌న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5మైన్‌లో కాన్వేయర్ ఆపరేటర్‌గా గత 40సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఐఎన్‌టీయూసి బ్రాంచ్ సెక్రటరీ బండారి సైమన్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఐఎన్ టీయూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ క్రమంలో ఐఎన్‌టీయూసి నాయకులు, కార్యకర్తలు బండారి సైమన్‌ను శాల్వలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్, ఐఎన్‌టీయూసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ హాజరైయ్యారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సైమన్ తన 40యేండ్ల సర్వీస్‌లో ఎంతో క్రమ శిక్షణతో, నిబద్ధతతో ఎలాంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వహించారని కొనియాడారు. సైమన్‌ని మిగతా కార్మికులు ఆదర్శనంగా తీసుకోవాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఐఎన్‌టీయూసి రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, రామ్మోహన్ రావు, శ్రీనివాస్, రామారావు,మెంగన్ అశోక్, నవీన్, కుమ్మ సాంబయ్య, వల్లలా సాంబమూర్తి, సీతారాం, వీరన్న, వై శంకర్, బిక్షపతి, వెంకటస్వామి, శ్రీరామ్, విజయ్, తారాచంద్, తదితరులు పాల్గొన్నారు.

# 18 రకాల డిమాండ్లతో సమ్మె

## -జయప్రదం చేయాలని పిలుపు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారులు దాడుల ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం అన్నారు. జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను కార్మికులకు,కార్యకర్తలకు విజయవంతం చేయాలనీ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గాయం తిరుపతి రావు పిలుపునిచ్చారు. స్థానిక చలమల సూర్యనారాయణ భవనంలో గాయం తిరుపతిరావు అధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘంమండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గాయం మాట్లాడుతూ కనీస వేతనం రూ 26000 ఇవ్వాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. నెలకు కనీస పెన్షన్ రూ 9000 ఇవ్వాలని, కార్మిక వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను ఆపివేయాలని, విద్యా వైద్యం ఫ్రీగా అందించాలని కోరారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, కేంద్ర రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అటవీ హక్కుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని తదితర 18 రకాల డిమాండ్స్ తో ఈ సమ్మె జరుగుతుందని అని తెలిపారు. సమ్మె జయప్రదానికి వ్యవసాయ



కార్మికులు శక్తివంతం లేకుండా సమ్మె జయప్రదానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమ్మె గ్రామీణ సమ్మెగా పిలుపునిస్తున్నట్లు, అన్ని గ్రామాల్లో సమ్మె విజయవంతం కావాలని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఎన్నో సంవత్సరాలుగా పోడు సాగు చేసుకుంటున్నారని పోడు దున్నుకోకుండా అటవీ శాఖ అడ్డుకుంటున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాజినేని మంగమ్మ, మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ రమణయ్య, గొల్లమందల సరసమ్మ, చిలక రామచంద్రు, పోతిని బుచ్చాలు, గుడిమెట్ల బాబు, చిల్లి ముంత సీతారాములు, కుంజా రాములు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ విధానాల వల్లే వ్యవస్థల విధ్వంసం

## – సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సిపిఎం సత్తుపల్లి పట్టణ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో రావి వీర వెంకయ్య భవన్లో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు .ఈ క్లాసులకు ప్రిన్సిపల్ గా సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి వ్యవహరించారు, బీజేపీ అనుసరిస్తున్న నిరంకుశం విధానాల వల్లే చట్టబద్ధ, రాజ్యాంగ బద్ద వ్యవస్థలు విధ్వంసం అవుతున్నాయని జిల్లా అకాడమిక్ సెల్ బాధ్యులు బండారు రమేష్ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు నాయకులు . సోమవారం సత్తుపల్లి పట్టణ రూరల్ లో 2 రోజుల పాటు జరుగుతున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అనుసరించిన నిరంకుశ, అప్రజాస్వామిక విధానాల వల్ల గత 11 సంవత్సరాల కాలంలో చట్టబద్ద, రాజ్యాంగ బద్ద వ్యవస్థలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని విమర్శించారు. తమ విధానాలకు మద్దతు తెలపని వారిని, నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేవారిని ఇబ్బందులకు గురి చేస్తూ అణిచివేస్తున్నారని విమర్శించారు.చట్టబద్ద రాజ్యాంగ బద్ద సంస్థల స్వతంత్రతను నిష్పక్షతను దుర్వినియోగం చేస్తూ వ్యవస్థలను నాశనం చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఎన్నికల కమిషనర్ ను నియమించే ప్రక్రియ లో ఉన్న న్యాయ వ్యవస్థ భాగస్వామ్యన్ని పూర్తిగా తొలగించి, కమిషనర్ ను ఎన్నుకునే విషయంలో కేంద్రానికి పూర్తిగా అధికారాలు ఇచ్చిందని విమర్శించారు.ఇప్పుడు కొత్తగా రాజ్యాంగంలో లౌకిక సోషలిస్టు పదాలను పూర్తిగా తొలగించి దేశాన్ని ఏక కేంద్ర రాజ్యాంగంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా





ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. శిక్షణ తరగతులలో బండారు రమేష్ మతం మతోన్మాదం అనే అంశం పై క్లాసు బోధించారు.ఆదిమ సమాజంలో ఏర ్పడిన మిగులపై ఆధిపత్యం చేలాయించడానికి, భూస్వామ్య సమాజంలో తిరుగుబాటు రాకుండా ప్రశ్నించకుండా ప్రజలపై అశాస్త్రీయ భావాలు రుద్దారని అన్నారు.ప్రజల విశ్వాసాలు ఆహార అలవాట్ల పై జరుగుతున్న దాడులను వ్యతిరేకించాలని అన్నారు.మతాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని, కానీ రాజ్యం దోపిడీని కొనసాగించడానికి మూఢ బావాలు పెంపొందించి మతోన్మాద విధానాలను కొనసాగిస్తున్నదని అన్నారు.పార్టీ కార్యకర్తలు సమాజంలో జరుగుతున్న అంశాలను శాస్త్రీయ కోణంలో అధ్యయనం చేసి సిద్ధాంతిక అవగాహన కలిగి ఉండి ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి సిపిఎం డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు కమిటీ సభ్యులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, డివిజన్ కమిటీ సభ్యులు, పాకలపాటి ఝాన్సీ, మరియు పాల్గొన్నారు.

# 15వ బెటాలియన్‌లో ఘనంగా పదవి విరమణ కార్యక్రమం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సోమవారం నాడు 15వ ప్రత్యేక పోలీసు పటాలము, బి.గంగారం, సత్తుపల్లి నందు అర్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న అర్.దసురు, అర్ ఎస్ ఐ పదవి విరమణ కార్యక్రమమును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పటాలపు కమాండెంట్ ఎన్.పెదబాబు మరియు అదనపు కమాండెంట్ ఏ.అంజయ్యలు పాల్గొని పదవి విరమణ పొందిన అర్.దసురు దంపతులను పులమలవేసి శాలువాతో సత్కరించటం జరిగింది . వారి పదవి విరమణ అనతరము వారికి ప్రభుత్వపు తరుపున చెందవలసిన బెనిఫిట్స్ వివరించటం జరిగింది. అనంతరం ముఖ్య అతిధి అయిన పటాలపు కమాండెంట్ ఎన్.పెదబాబు మాట్లాడుతూ అర్.దసురు 1985 వ సంవస్తారములో పోలీసు ఉద్యోగములో భర్తీఅయి దాదాపుగా 40 సవస్తారాలు పూర్తిచేసుకున్నారని, వారి సర్వీసులో ఎన్నో అవార్డ్స్ మరియు రివార్డ్స్ లను తీసుకున్నారని వివరించారు. అదేవిధముగా అర్.దసురు పదవి విరమణ అనతరము వారి జీవితము వారి యొక్క కుటుంబ సభ్యులతో అత్యంత శుఖసంతోశాలతో, ఆనంధముగా గడపాలని కోరుకున్నారు మరియు అర్.దసురు అత్యంత క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని వారు అత్యంత కఠినమైన విధులను సైతం ఎంతో సమర్ధవంతంగా నిర్వహించారని వివరించారు. ఈ కార్యక్రమానికి పటలపు సహాయ దళాధిపతులు ఎస్.శ్రీధర్ రాజ మరియు పదవి విరమణ చెందిన అర్.దసురు, అర్ ఎస్ ఐ కుటుంబ సభ్యులు మరియు అర్ ఐ లు, ఆర్.ఎస్.ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి అజయ్

**సూర్య ప్రతినిధి ఖమ్మం**







ఖమ్మం 19వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు చిట్టెంచెట్టి పరమేష్ తండ్రి వెంకటేశ్వర్లు బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామం నందు సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.ఖమ్మంలో పత్రిక ఫోటో గ్రాఫర్ బండారు మహేష్ మాతృమూర్తి రమణ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఖమ్మం మిర్చి వ్యాపారస్తుడు పాలవరపు కోటేశ్వరరావు మాతృమూర్తి అఖిలాండేశ్వరి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రఘునాథపాలెం మండలం సుఖీనితండా కోఆప్షన్ సభ్యుడు భూక్యా చందు మాతృమూర్తి అమ్లీ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం - టీడీపీ

## – ప్రధాన సూత్రధారి జగదీష్ రెడ్డి పై ఏ వన్ గా కేసు నమోదు చేయాలి

## – బొంతు శ్రీనివాసరావు. టీడీపీ పార్టీ కన్వీనర్. పి ఎ సిఎస్ డైరెక్టర్ సత్తుపల్లి.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



బలుపెక్కి బరితెగించి ఒక మాజీ మంత్రి ప్రజా ప్రతినిధి నిన్న మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై జరిగింది దాడి కాదు విధ్వంసం. మేము దాడి చేయాలను కుంటే అది వేరే విధంగా ఉంటుంది అది మేమే చేసాం మా పార్టీ కార్యకర్తలు చేశారు . కెసిఆర్ ని కేటీఆర్ పై విమర్శలు చేసినందుకు నిరసన తెలిపాము. ఒకటిన్నర సంవత్సరాలుగా చూస్తూ భరిస్తు వస్తున్నాం అధికారం పోయి మేము బాధపడుతున్నాము మరిన్ని దాడులు చేస్తాం ఇంకా రెండు మూడ స్లాదర్ హౌస్ లు మా టార్గెట్ మహా న్యూస్ ఛానల్ వార్తా చానల్ కాదు అవి స్లాదర్ హౌస్ మాత్రమే అని చెప్పిన ఒక మాజీ మంత్రి చెప్పటం భరితెగించి బలు పెకి మాట్లాడటం కెసిఆర్ కి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలంట దాడి చేసిన వాడు క్షమాపణ చెప్పటం కాకుండా మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై దాడి చేసి విధ్వంసం సృష్టించి మహా న్యూస్ ఛానల్ యాజమాన్యం క్షమాపణలు చెప్పాలని అనటం అతని అజ్ఞానానికి అవివే కానికి నిదర్శనం అని తెలంగాణ ప్రజల దౌర్భాగ్యం మహా న్యూస్ ఛానల్ పై జరిగిన విధ్వంసానికి కర్త కర్మ క్రియ అన్ని మేమే అని చెప్పి మరిన్ని దాడులు జరిగేందుకు ప్రోత్సహిస్తూ ఊతమిస్తూ వ్యాఖ్యలు చేయటం మీడియా గొంతు అణచివేయాలని ఆలోచన తో రౌడీయిజాన్ని గుండాయిజంతో విధ్వంసాన్ని వినాశకర చర్యలకు పాల్పడుతున్న పెంచి పోషించాలని ఆలోచనలో ఉన్న జగదీష్ రెడ్డి పై సుమోటో కేసు నమోదు చేసి ప్రధాన సూత్రధారి గా ఎ1 గా కేసు నమోదు చేసి తెలంగాణ ప్రభుత్వం చట్టపరమైన చర్య తీసుకోవాలి అని అన్నారు.

## ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-22 మంది ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ నేపథ్యంలో నిర్వహించిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న 22 మంది ఉద్యోగుల కోసం సోమవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ జ్ఞాపకాలను, అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకోవాలని కలెక్టర్ కోరారు. 30 నుండి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. జీవితంలో మనం చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచి పోతాయని అన్నారు. ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో, ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి విరమణ పొందుతున్న చింతకాని తహసిల్దార్ కే. అనంత రాజు మాట్లాడుతూ చైన్ మెన్ గా విధులలో చేరడం జరిగిందని, అంచెలంచెలుగా పదోన్నతి లభించి, తహసీల్దార్ గా పదవీ విరమణ పొందుతున్నట్లు తెలిపారు.

కార్యాలయానికి వచ్చే ప్రజలతో నవ్వుతూ కూర్చోబెట్టి మాట్లాడితే వారి సగం సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. పదవి విరమణ అందుతున్న జిల్లా పౌర సరఫం–ాల శాఖ లోని డిప్యూటీ తహసిల్దార్ సి. హెచ్. సత్యనారాయణ మాట్లా డుతూ సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వర పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతుల సంక్షేమం కోసం పకడ్బందీగా పని చేశామని అన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఇతర ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## నెరవేరనున్న పేదల సొంతింటి కల

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక ఇక ఉచితమే**
**- ఇసుక రీచ్ లను ప్రారంభించిన తహశీల్దార్, ఎంపీడీవోలు**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించి వారిని ప్రోత్సహించుటలో భాగంగా సోమవారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, కలకోట, రాయన్నపేట గ్రామాల్లో ఇసుక రీచ్ లను తహశీల్దార్ మద్దెల రమాదేవి, ఎంపిడిఓ రురావత్ రమాదేవి లు లాంఛనంగా ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోనున్న లబ్ధిదారులకు ఇసుక సమకూరేలా వివోఏలు చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణ సమయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని తహశీల్దార్, ఎంపీడీవోలు సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం కట్టా సురేంద్రబాబు, సీసీలు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, ఝాన్సీ వివోఏలు రాణి, నందిని, కరుణ వివో సభ్యులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ సిబ్బంది కి ఘనంగా వీడ్కోలు



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆయిల్ మాన్ మహబూబ్ అలీ, పి హెచ్ డబ్ల్యూ అచ్చ య్య, గురుస్వామి, గోప య్య, సుబ్బారావు, చిన్నవెంకయ్యలు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో వీడ్కోలు సన్మాన సభ ఏర్పాటు చేసి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, ఎస్సైలు గోల్కొండ శ్రీనివాసరావు, శంకర్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గురు వెంకటేశ్వర్లు, మల్లెపాకు, బంగారు (కోశాధికారి) కుక్కల చంద్రశేఖర్( గౌరవాధ్యక్షుడు) శ్రీనివాస్, కడియాల వీరబాబు, చిలుకూరి సూర్యం, రవిబాబు, గుంటి ఉపేందర్, మహిళా అధ్యక్షురాలు గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి చాలా కష్టపడుతున్నారు

**-ప్రజా పాలనను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ విమర్శలు**
**-రాజ్యసభ ఎంపి రేణుకా చౌదరి**





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి చాలా కష్టపడుతున్నారు. ప్రజా పాలనను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ విమర్శలు చేస్తుందనీ రాజ్యసభ ఎంపి రేణుకా చౌదరి అన్నారు. సోమవారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కుల గణన సక్సెస్ అవడంతో దేశ వ్యాప్తంగా కేంద్రం కులగణణ చేస్తామనడం శుభా పరిణామంరాహుల్ గాందీ ఆలోచనను కేంద్రం అమలు చేయబోతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి చాలా కష్టపడుతున్నారు. ప్రజా పాలనను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ విమర్శలు చేస్తుంది..ఖమ్మం జిల్లా ఆడబిడ్డను జిల్లాను వదిలి వెళ్లేది లేదు.. తన సత్తా అంటే ఏంటో చూపిస్తా.. ఎంతమంది మంత్రులు ఉన్నా.. రేణుకా కూడా జిల్లాలోనే ఉంటుంది..బీఆర్ఎస్ నేతలకు పోలీసులు కల్పిస్తున్నా ఎస్కార్ట్ లను విరమించుకోవాలి..తెలంగాణలో కవితా పర్యటనలకు డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయి..? ఆమె వెనుకాల ఉన్నాది ఎవరో తేలాలి..పహల్గాామ్ ఉగ్రదాడి చేసిన నాలుగురిని ఇప్పటి వరకు పట్టుకోకపోవడం కేంద్ర వైఫల్యం.. సీజ్ ఫైర్ తో పాక్ తో చర్చలు చేసిన కేంద్రం.. మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదు.. పక్కదేశాలైన నేపాల్, చైనాలతో శత్రుత్వం పొంచి ఉంది.. దీనిని కేంద్రం ఆరికట్టడం లేదు. ఇవన్నీ అంశాలను పార్లమెంట్ లో చర్చిద్దామంటే పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడం లేదు.. కేంద్ర వైఫల్యాలను కాంగ్రెస్ ఎండగడుతుందానే ఉద్దేశ్యంతో పార్లమెంట్ సెషన్స్ నిర్వహించడం లేదు..కేంద్రకుట్రతో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం.. తెలంగాణకు అన్యాయం జరుగుతే ఊరుకునేదే లేదు..
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుంది..

## దివ్యంగుడికి ట్రై సైకిల్ వితరణ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ దివ్యాంగుడికి ట్రైసైకిల్ వితరణగా అందజేశారు. పెనుబల్లి మండలం వియం బంజర్ లో నివసించే పంకు రమేష్ (17)దివ్యాంగుడు పుట్టుకతోనే కాళ్లు, చెవులు పనిచేయ్యవు. తండ్రి మృతి చెందగా తన తల్లి కూలీపనులు చేస్తూ కొడుకును పోషిస్తుంది. 5ఏండ్ల క్రితం దివ్యాంగుడికి ట్రైసైకిల్ వితరణగా అందచేయగా ఆ సైకిల్ పై బిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడు. పాత ట్రైసైకిల్ పూర్తిగా పాడైపోవడంతో ఇబ్బందిపడుతున్నాడు. అది గమనించిన బెజవాడ చంటి జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లడంతో మండాలపాడు కి చెందిన ట్రస్ట్ వ్యవస్థాపకరాలు జోనెబోయిన అన్నపూర్ణ రూ. 10 వేలు విలువైన ట్రైసైకిల్ ను సోమవారం దివ్యాంగుడికి అందజేసారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి....

**–ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారులు హాజరు కావాలి**

**–ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్,–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతగా భావించి, ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరు కావాలని అన్నారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించాలని, జిల్లా అధికారులు తమ పరిధిలోనీ సమస్య పరిష్కారం వెంటనే చేయాలని, సమస్య పరిష్కరించలేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ, దరఖాస్తుదారునికి తెలపాలని సూచించారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో మానవీయకోణంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అధికారులు పకడ్బందీగా పాటించాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు వారి వారి శాఖ పరిధిలో సమీక్ష చేయాలని, పరిష్కారం నాణ్యతతో చేపట్టాలని, దరఖాస్తుల పరిష్కారం నాణ్యతపై, అదనపు కలెక్టర్ 5 శాతం ప్రజావాణి దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తారని అన్నారు.ప్రతి జిల్లా అధికారి తన పరిధిలో జరిగే అభివృద్ధి, సంక్షేమ పనులకు సంబంధించి వివరాలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే సీఎస్ వీడియో సమావేశాలకు అవసరమైన నోట్స్ సిద్ధం చేసి, ముందస్తుగా సమర్పించాలని అన్నారు. సోమవారం నాటి ప్రజావాణి లో ఖమ్మం నగరానికి చెందిన వి. మారీష్, ఖమ్మం కలెక్టరేట్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో ఎన్నికల సెల్ నందు ఔట్ సోర్సింగ్ లో పని చేశానని, ప్రస్తుతం ఖాళీగా ఉన్నానని, జిల్లా ఆసుపత్రి సదరం క్యాంపు వద్ద ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ నందు ఔట్ సోర్సింగ్ ద్వా రా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మం డలం రాజేశ్వరపురం గ్రామ రైతులు శివారు సర్వే నెంబర్ 378, 379 వైపుగా వెళ్లే బండ్ల బాటను కలుపుకొని కంప ఏర్పాటు చేసుకొని కొంత మంది రైతులు వ్యవసాయం చేస్తున్నారని, దీంతో తమ భూములకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, బండ్ల బాట యొక్క హద్దులు పునరుద్ధరణ జరిపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, వారిని తొలగించి అర్హులను ఎంపిక చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ కల్లూరుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలం కలకోట గ్రామానికి చెందిన అబ్బూరి కౌశిక్ తనకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. ఎస్. డబ్ల్యూ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన నల్లబోలు సుధాకర్ రెడ్డి తనకు 58 శాతం వినికిడి సమస్య ఉన్న పెన్షన్ మంజూరు చేయడం లేదని, దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం – చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# అరుదైన వ్యాధి గల బాలుడికి చేయూత అందించారు

**–ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజన్ న్యూస్:**
సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ కి చెందిన బామర్.నాగకృష్ణ %ఽ% ఉమా దంపతుల ఒక్కగానొక్క కుమారుడు అయిన సామ్యూల్ కింగ్(4) అరుదైన సమస్యతో జన్మించాడు .మూత్రం బయటికి వచ్చే రంధ్రం కాకుండా మధ్యలో ఉందని తల్లిదండ్రులు తెలిపారు. తరచూ బాలుడికి జ్వరం వస్తుండడం తో ఖమ్మం లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రి లో వైద్యుడిని సంప్రదిస్తే విషయం బయటపడిందని తల్లిదండ్రులు తెలిపారు.కొన్ని రోజుల తర్వాత చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నిలోఫర్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరీక్షించి మిడ్ ఫినైల్ హైపోస్పాడియాస్ వ్యాధిగా గుర్తించారు.వెయ్యి మందిలో ఒకరికి ఈ సమస్య ఉంటుందని చిన్న వయసులోనే శాస్త్ర చికిత్స చేయించుకోవాలని వైద్యులు తెలిపారు.దీంతో నిరుపేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక స్థోమత లేకపోయినా వైద్యం చేయించారు.వైద్యులు చేయించిన శాస్త్ర చికిత్స వికటించడం తో సమస్య మొదటికి వచ్చిందని తల్లిదండ్రులు వాపోయారు.మరల హైదరాబాద్ లోని ఒక ప్రముఖ ఆస్పత్రికి సంప్రదించగా ఆపరేషన్ చేసేందుకు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తల్లిదండ్రులు తెలిపారు.విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి స్వగృహానికి వెళ్ళి బాలుడిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి హైదరాబాద్ వెళ్ళుటకు తన వంతు సహాయంగా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కందేరబోయిన.వెంకట్ రాములు,అయినాల .ప్రవీణ్,మల్లెల.శ్రీను, పల్లే.లింగయ్య,యాకూబ్,వంశి,వెంకన్న,కళ్లెం.శేష్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గణితంలో ఘటికుడు సుదర్శనుడు



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్**
35 ఏళ్ళు వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దిన మహోన్నత వ్యక్తి లెక్కల మాస్టర్ సుదర్శనుడు అని ఏన్కూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు.. సోమవారం గణిత ఉపాధ్యాయుడు బుగ్గవీటి సుదర్శన్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ నేటి సమాజానికి ఆయన ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ వేము రాజు, వైరా, బూర్గంపాడు ప్రిన్సిపాళ్లు, రమ, హరిత, మాజీ ప్రిన్సిపాల్ జితేందర్ ప్రసాద్, రిటైర్డ్ జూనియర్ లెక్చరర్ సుజాత, రిటైర్డ్ హెచ్ఎం అలవాల నాగేశ్వరరావు, డిప్యూటీ వార్డెన్ జమున రాణి, ఉపాధ్యాయులు లక్ష్మి, సునీల్, శ్రీనివాస్, విశ్వేశ్వరరావు,అంజద్ పాషా, రజిని, శ్రీనివాస్ రెడ్డి, కుటుంబరావు, చైతన్య, పి టి వీర తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను కాలవలో కలిపితే కఠిన చర్యలు...

**– చికెన్,మటన్, చేప వ్యర్థాలను కాలవలో కలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక.**





**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్డు నందు సోమవారం రోజు కాలువలో నిలువ ఉన్న నీటిని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆద్వర్యం లో శుభ్రం చేయటం జరిగింది. వార్త ఆఫీస్ దగ్గర గల కాలువలో చికెన్, చేపల మరియు మటన్ షాపు దుకాణదారులు చికెన్ షాపు, చేపల షాపు మరియు మటన్ షాపు నుంచి వచ్చిన వ్యర్థాలను ఆ కాలువలో వేయడం జరుగుతుంది. దానివలన పారిశుద్ధ్య సమస్యలు మరియు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. కావున ఎవరూ కూడా దుకాణదారులు అట్టి వ్యర్థాలను కాలువలో వేయకూడదు. వ్యర్థాలు ఆ కాలువలో పడి వేసిన వారిపై చట్టపరంగా జరిమానా విధించ బడును. కావునా అందరు పారిశుధ్య పనులకు అంతరాయం కలిగించకుండా సహకరించగలరు. మున్సిపల్ కమిషనర్ ఏదులాపురం మున్సిపాలిటీ అల్లా శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హెూంగార్డు అధికారులకు సన్మానం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హెూంగార్డు అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమా లలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యా లయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయ ుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సంద ర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుం బ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన వారు**

ఎండి. అబ్దుల్ గని, (SI CCRB), ఎండి. అబ్దుల్ రషీద్ (SI CCRB), ఆర్. వెంకటరత్నం (SI WPS), VP. పద్మ కుమార్ (ASI KMM (1T), R. శ్రీశైలం (HC) ,N. రఘునాథయ్య (కానిస్టేబుల్ బోనకల్ ps) ,బి.పూర్ణచంద్రరావు (హెూంగార్డు) ,జి. సత్యవతి (హెూంగార్డు), ఈ కార్యక్రమంలో AR ACP సుశీల్ సింగ్ , నర్సయ్య,RI కామరాజు, సురేష్, నాగులుమీరా, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హెూంగార్డు అసోసియేషన్ అధ్యక్షుడు బంక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అత్తా ఇంటి వేధింపులతో వివాహిత మహిళ బలవన్మరణం

## -జిఆర్పి ఎస్సై రాణా ప్రతాప్,అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు
## -మానసికంగా తన కూతురిని హింసించారు , - మృతురాలి తండ్రి సోమ్లా ఆవేదన



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- వివాహిత మహిళను మానసికంగా వేధించి ఆత్మహత్య చేసుకునేలా హింసించి మహిళ మృతికి కారకులైన నలుగురిపై జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి కేసు నమోదు చేశారు. ఎస్సై రవి వివరాలను వెల్లడించారు. రామవరం సుభాష్ చంద్ర బోస్ నగర్ కాలనీకి చెందిన రాజేశ్వరి(34)ని రఘునాథ పాలెం మండలం రాములు తండాకు చెందిన బానోతు రాణా ప్రతాప్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కు ఇచ్చి సుమారు ఎనిమిది ఏళ్ల క్రితం పెళ్లి జరిపించారని పేర్కొన్నారు.పెళ్లి సమయంలో కట్నంగా రూ 40 లక్షలు, 35 తులాల బంగారం, రూ 4లక్షలు విలువచేసే ఇతర వస్తువులు కట్నంగా ఇచ్చారని తెలిపారు.పెళ్లయిన అనంతరం వీరి సంసార జీవితం సజావుగానే సాగిందని,రాజేశ్వరి,రాణా ప్రతాప్ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారని వెల్లడించారు.పెళ్లయిన కొన్నేళ్ల అనంతరం రాజేశ్వరిని భర్త రాణా ప్రతాప్,అత్త పుష్పారాణి, మామ చంద్రం, బావ మహేష్ ఎస్సై లు అక్రమ సంబంధం అంటగట్టి ఆ నెపంతో మానసికంగా వేధిస్తూ శారీరకంగా హింసించసాగరని,వారు చెప్పిన విధంగా ఇంట్లోనే ఉంటూ సంసారం చేసుకోవాలని..లేకపోతే ఆత్మహత్య చేసుకోవాలని,ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించడం వలన ఒత్తిడి తట్టుకోలేక అవమానభారం తో నెల 25న గురువారం జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం లో అద్దెకు ఉంటున్న ఇంట్లో రాత్రి సుమారు పదకొండు న్నర గంటల సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడిందని పేర్కొన్నారు.తాను కలుపు మందు సేవించానని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు హుటాహుటిన రాజేశ్వరిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించినా రని తెలిపారు.ఆసుపత్రి డాక్టర్ల సూచనలతో ఖమ్మంలోని కిమ్స్ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి చికిత్స ను అందించారని,రాజేశ్వరి ఆరోగ్య పరిస్థితి విషమించ చడంతో హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ కు తరలించి చికిత్స చేయిస్తుండగా 29వ తేది ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారని ఎస్సై బాధావత్ రవి పేర్కొన్నారు.తన కుమార్తె రాజేశ్వరిని ఆమె భర్త రాణా ప్రతాప్, అత్త పుష్పావతి, మామ చంద్రం, బావ మహేష్ (ఎస్సై)లు మానసికంగా వేధించి ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించారని,తన కూతురు మరణానికి కారకులైన నలుగురిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని మృతురాలి తండ్రి కేళోతు సోమ్లా ఫిర్యాదు చేయడంతో జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి కేసు నమోదు చేసారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన చర్యలు

## -గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు
## -సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత
## -నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమీషనర్







ఖమ్మం (సూర్య బ్యూరో): రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సోమవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు.సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో వైరా, కల్లూరు డివిజన్ పరిధిలోగుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్ చేయడం ప్రమాదానికి కారణమని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో డ్రంకన్ %d% డ్రవ్ తనిఖీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. పెద్ద వాహనాలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, ఇతర వాహానాలకు వెనుక వైపు రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయినప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహానాలను ఢీ కొట్టడంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది కాబట్టి ముందస్తు రోడ్ల పై వాహనాలు అపకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని చీటీల పేరుతో పలువురు చిట్ వ్యాపారులు బాధితులను మోసం చేస్తున్నారని అనేక ఫిర్యాదు వస్తున్నాయని దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు. నేరాలు నియంత్రణ, చోరీ సొత్తు రికవరీల్లో వేగం మరింత పెంచాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాత్రిళ్ల గస్తీల్ల పెంచి దొంగతనాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జూదం, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు. టెక్నాలజీని ఉపయోగించి కేసులను త్వరగా ఛేదించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీటుకు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై రివ్యూ నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తూ సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగంగా స్వచ్ఛందంగా ప్రజల భాగస్వామ్యం కావాలని సూచించారు. జిల్లాలో గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని,డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనేమాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా%d%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ (ఏఆర్)కుమారస్వామి, విజయాబాబు, ఏసీపీలు రమణమూర్తి,తిరుపతి రెడ్డి, రఘు,రవి, సర్వర్, సుశీల్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.

# జమలపురం భవాని శంకర్‌కు అడిషనల్ కలెక్టర్‌గా పదోన్నతి




## - హర్షం వ్యక్తం చేసిన రాదయ్య..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - మండల పరిధిలోని నాచారం గ్రామానికి చెందిన జమలపురం భవాని శంకర్ ప్రస్తుతం గవర్నర్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం నూతనంగా అడిషనల్ కలెక్టర్ గా నియ మించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ (రాదయ్య ) ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నర్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న సమయంలో మండలానికి ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలకు కృషిచేసి మండల అభివృద్ధి కోసం సంబంధిత ఉన్నత అధికారుల సమన్వయంతో అభివృద్ధికి పాటుపడిన జమలపురం భవాని శంకర్ చేసిన కృషి మండల ప్రజలు మర్చిపోలేనిదన్నారు. మారుమూల గిరిజన గొత్తి కోయల గ్రామమైనటువంటి పూసుకుం టా, కట్కూరు, గ్రామ గిరిజనుల జీవన విధానాన్ని అప్పటి గవర్నర్ తమిళసై నటరాజన్ తెలిపి గిరిజన గ్రామాలను దత్తత తీసుకునేలా కృషిచేసిన భవాని శంకర్ ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

# పంట మార్పిడి పాటిస్తే రైతుల ఆదాయం పెరుగుతుంది

## -మండల వ్యవసాయ అధికారి శివ రామ ప్రసాద్



అశ్వారావుపేట, సూర్య రూరల్ (మేజర్ న్యూస్) పంట మార్పిడి పాటిస్తే రైతుల ఆదాయం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శివ రామప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. రైతులు తమ పొలాల్లో ఒకే పంటని మళ్లీ మళ్లీ వేయడం ద్వారా భూమిలో మార్పులు సంభవిస్తాన్నారు. అం దుకే వ్యవసాయ శాస్త్రవేత్తలు పంట మార్పిడి పాటించాలని సూచిస్తారని అన్నారు. ఇలా చేస్తే ఆదాయం కూడా పెరుగుతుందని చెబుతుంటారు. వాస్తవానికి ఈ సంప్రదాయ వ్యవసాయ పద్ధతిని మోనోకల్చర్ అంటారు. ఇప్పటికీ చాలామంది రైతులు ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారన్నారు. దీనివల్ల నష్టాలే కానీ లాభాలు ఉండవు. అందుకే పంటమార్పిడి చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తు న్నారు. పంట మార్పిడి అంటే నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, నేలలోని పోషకాలను వృద్ధి చేస్తున్నదన్నారు. ఒక రైతు ప్రతి సంవత్సరం అదే పంటను అదే ప్రదేశంలో పండిస్తే ఎటువంటి ఫలితం ఉండదని. అతను నిరంతరం నేలలోని పోషకాలను వెలికితీస్తాడు. ఇలా చేయడం వల్ల నేల నిస్సారంగా మారుతుంది. తెగుళ్లు, వ్యాధుల ప్రభావానికి తట్టుకోలేదు. దిగుబడి తక్కువగా వస్తుంది. ఈ రకమైన వ్యవసాయం వల్ల కీటకాలు, వ్యాధులను దూరం చేయడానికి రసాయన ఎరువులు, పురుగుమందుల వాడవలసి ఉంటుందన్నారు. అదే పంట మార్పిడి అయితే ఆ అవసరం ఉండదని. అంతేకాదు సహజసిద్ధమైన పోషకాలు నేలలోకి తిరిగి రావడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

# ఘనంగా హెచ్ ఎం సైదయ్య ఉద్యోగ విరమణ సన్మానోత్సవం.



ఏన్కూర్, సూర్య మేజర్ న్యూస్: ఏన్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్ఎం కూరా కుల సైదయ్య ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సైదయ్య దంపతులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గత 36 సంవత్సరాలుగా విద్యారంగంలో గణిత ఉపాధ్యాయుడిగా సైదయ్య విశేష సేవలు అందించారని, ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు పొందారని పలువురు వక్తలు కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, తల్లాడ ఎంఈఓ దామోదర్, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు సైదయ్యను ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష విజయవంతం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రం లో కొత్త బస్టాండ్ ఎదురుగ సోమవారం నాడు ఒక్కరోజు శాంతియుత దీక్ష ను నిర్వహించడం జరిగింది . ఈ దీక్ష కార్యక్రమాన్ని సీనియర్ ఉద్యమకారుడు అర్వపల్లి విద్యాసాగర్ , సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహారావు లు దీక్ష లో కూర్చున్న ఉద్యమకారులకు పూల దండలు వేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే.వి.కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు కొన్ని హామీలను తమ మానిఫెస్టో లో ఆరు గ్యారంటీల పథకం లో ఆరో గ్యారంటీ గా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడి కి 250 చ: గ: స్థలాన్ని , గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలను , అమరవీరుల కుటుంబాలకి 25,000 రూపాయల పెన్షన్ సౌకర్యం ఇస్తామని పొందుపర్చారు కానీ అమలు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు . తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు తెలంగాణ ఉద్యమం వల్ల సర్వనాశనం అయ్యాయని,ఇక నైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారా లేదా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మా ఉద్యమకారుల తడాకా ఏంటో చూపించమంటారా అని హెచ్చరించారు . ఈ దీక్షకి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహారావు , ఏ.ఐ.ఎస్.ఆఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇటిక్యాల రామకృష్ణ సంఘీభావాన్ని ప్రకటించారు . ఈ దీక్ష కార్యక్రమాన్ని పొలిటికల్ జేఏసీ మాజీ ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాటి రంగరాజు నిమ్మరసం ఇచ్చి విరమించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్ , బచ్చల పద్మా చారి , జడల వెంకటేశ్వరావు , గుండ్లపల్లి శేషగిరి , లింగనబోయిన సతీష్ , మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి , జ్వాల నరసింహ రావు , షేక్ అబ్బాస్ , కొండ్రు రజనీకాంత్ , ఎస్.డి. బురాన్ , ఆసిఫ్ , షేక్ నాగులు మీరా , భూక్యా శ్రీనివాస్ నాయక్ , పాలకుర్తి కృష్ణ , భట్టు రాజేందర్ నాయక్ , పెళ్ళూరు విజయ్ కుమార్ , రాచమల్ల ఉమయదవ్ , రెడ్డబోయిన వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , రమాదేవి , మేరీ , గ్లోరి , అల్లిక సంతోష్ యాదవ్ , గాలి రాము గౌడ్ , ఇనుపనూరి శ్రీను , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , కామని అనంత లక్ష్మి , ధనలక్ష్మి , స్వరూప రెడ్డి , పద్మ , యక లక్ష్మీ , అమరుడు వేణు గోపాల్ తండ్రి బాబు , షకీల్ , వి.సుందరావు , అంకాలు , రవి , సైదా , మంద వెంకటేశ్వర్లు , గాయకుడు రాము , తదితరులు పాల్గొన్నారు .

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**




విద్యతోనే జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఎంఈఓ వెంకట్ అన్నారు. తాళ్ల గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో యరగడ్ల బాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నాగరాజు, కుమార్తె సత్యవతిలు పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు , బ్యాగులు , ఇతర అవసరమైన సామాగ్రిని వితరణ గా అందజేశారు.యర్రగడ్డ బాబు విద్యా జ్యోతి కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనార్థం సామాగ్రిని వితరణంగా అందజేయడం గొప్ప విషయం అన్నారు. దీంతోపాటు కామేపల్లి ఉన్నత పాఠశాలలో కూడా పదో తరగతి వార్షిక ఫలితాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేస్తామన్నారు.విద్యాజ్యోతి కార్యక్రమం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని దాతలు నాగరాజు,సత్యావతి లు తెలిపారు.హెస్కూల్ హెచ్ఎం శైలు, తాళ్ళ గూడెం హెచ్ ఎం ధరావత్ నరసింహారావు, ఉపాధ్యాయులు పుష్ప, విజయ,కిషన్ నాయక్, గ్రామస్తులు కోటయ్య, వెంకట నరసయ్య, నాగేశ్వరరావు ,రమేష్ , కృష్ణ విద్యార్థులు , మహిళలు పాల్గొన్నారు.

# ప్రభువా నీ దీవెనలు నాకివ్వు

**కల్లూరు సూర్య న్యూస్**



**జూన్ 30 :**

మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి లో గల బేతెస్థ ప్రార్థన మందిరాన్ని తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్ సోమవారం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభువా నీ దీవెనలు నాకివ్వు అంటూ ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు బేతెస్థ ప్రార్థన మందిరం టి ఎబినైజర్ పాస్టర్ టి నిర్మల్ కుమార్ స్వగృహం లో పిడుగు పడి షాట్ సర్క్యూట్ జరిగి గృహ పరికరాలు దగ్ధం అవ్వడంతో ఎలా జరిగింది అని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ యువ నాయకులు కళ్యాణ్ కిషోర్ మేకల కృష్ణ మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి ఉబ్బన వెంకటరత్నం మండల సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్ రాజామౌర్యచంద్ర మోర్తాల పిచ్చిరెడ్డి కాశీమళ్ళ పావనం ఇర్ఫాన్ నాలాజల హరీష్ ఏపూరి హరీష్ బాలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**-సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**

**– మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల స్రవంతి**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల స్రవంతి అన్నారు. సోమవారం ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో చాలామంది బిజీ అయిపోయారని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు. తక్కువ వయసులో బీపీ, షుగర్, థైరాయిడ్, గుండె, కాలేయం తదితర సంబంధించిన వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవంచవచ్చునన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెడు అలవాట్లను మానివేయాలని, పోషకాలతో కూడిన ఆప శరం తీసుకోవాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల ందరూ తమ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతను పాటిం చాలని, తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, ప్రజలందరూ అప్రమత్తగా లేకుంటే వివిధ రకాల వ్యాధుల సంక్రమించే ప్రమాదం ఉందని అన్నారు. ఇంటి ఆవరణలోని తొట్లలో, టైర్లలో కూలర్లలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి మంగళ, శుక్రవారం లలో డ్రై డే పాటించాలని సూచించారు.

# బ్లడ్ బ్యాంక్ పేరిట అక్రమంగా రక్త అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఆసుపత్రుల్లో ఆపద వచ్చిందంటే రక్తం కావాలి అంటే ఎన్నో వ్యాయాప్రాయాసాలకు ఓర్చి మిత్రులు బంధువులు రిలేషన్స్ ఎవరున్న ఎక్కడున్నా ఓ ప్రాణాన్ని కాపాడుకోవడం కోసం రక్తం కోసం తహతలాడిపోతాం అలాంటి రక్తాన్ని కేవలం డబ్బు సంపాదన కోసమే వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి ఖమ్మం టూ టౌన్ అధ్యక్షుడు ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ వైద్యాధికారులను డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం నగరంలో ఓ బ్లడ్ బ్యాంకులో 2000 బ్యాగులు ఉన్నప్పటికీ కనీసం రక్తం కావాలంటే మళ్ళీ డోనర్లను సంప్రదించాలి అంటూ వైద్యాధికారులకు అందిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేయగా అక్రమంగా ఉంచిన 2000 శాంపిల్స్ బ్లడ్ ప్లేట్లెట్స్ ను వైద్యాధికారులు సీజ్ చేయడం అభినందనీయమన్నారు. ఖమ్మం నగరంలోని బ్లడ్ బ్యాంకులను ఆసరా చేసుకుని కొంతమంది అక్రమ సంపాదన మార్గంగా ఎంచుకొని ప్రాణాలు పోతున్నా కూడా సంబంధిత రక్తం గ్రూపులు ఉన్నప్పటికీ కూడా ఎవరికి అందజేయడం లేదని అలాంటి బ్లడ్ బ్యాంకులపై చర్యలు తీసుకొని వాటిని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. రోజుకు నిత్యం వివిధ రకాలుగా ఎంతోమంది వాహన ప్రమాదాలకి గురై రక్తం కోసం నిత్యం తిరుగుతూనే ఉన్న వారి బాధలను చూసి కూడా కనీసం కనికరించిన బ్లడ్ బ్యాంకులు అక్రమ సంపాదన మార్గంగా ఎంచుకొని రక్తాన్ని అమ్ముకోవడం దుర్మార్గం అన్నారు. వెంటనే వైద్యాధికారులు ఖమ్మంలో ఉన్న ప్రతి బ్లడ్ బ్యాంకు ను సందర్శించి రక్తం అవసరం ఉన్నవారికి వెంటనే రక్తం ఇచ్చే విధంగా తోడ్పాటు అందించాలని అదనంగా ఉంచిన బ్లడ్ శాంపిల్స్ ప్లాస్మా ప్లేట్లెట్స్ వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రముఖ చిత్రకారుడుని పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నేత దేవరల్లి

**కల్లూరు సూర్య న్యూస్**



**జూన్ 30 :**

పట్టణములోనీ ప్రముఖ చిత్రకారుడు వీడియో గ్రాఫర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బీ వీ ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగిన విషయం పాఠకులకు విదితమే అందులో భాగంగా సోమవారం బీ వీ నీ తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు ప్రముఖ డి పి ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ (అధినేత) దేవరపల్లి పట్టాభిరామ్ వారి స్వగృహం నందు పరామర్శించి వారి ఆరోగ్య యోగక్షేమాలు గురించి క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ కళ్యాణ్ కిషోర్ మేకల కృష్ణ ఉబ్బన వెంకట రత్నం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు %ాఖ% కమ్లి మండల సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కళ్యాణ్ కిషోర్ ఇర్ఫాన్ పంబ రాకేష్ బాలు అంబేద్కర్ యూత్ సభ్యులు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు 60 నోటు పుస్తకాలు వితరణ

**కల్లూరు సూర్య న్యూస్**




**జూన్ 30 :**

స్థానిక గంపల శ్రీనువాసరావు సతీమణి పద్మ (యం సీ హెచ్ ఎఫ్ డాక్టర్స్ డే సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ వారు తలపెట్టిన పథకం ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం లో బాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద, నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు ఈ నోటు పుస్తకాలను అందించామని వీరి బంగారు భవిష్యత్తుకు మంచి బాటలు వెయ్యాలని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు ద్వారా సోమవారం స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయంలో 60 నోటు పుస్తకాలను ను అందించారు. గంపల శ్రీను, పద్మా దాతృత్వానికి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 01 జూలై 2025

## బావిలో దూకిన తండ్రి బిడ్డను కాపాడుకోలేక మనస్థాపానికి గుర్రై ఆత్మహత్య...



కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్... మండలంలోని ధర్మ తండా గ్రామ కాపురస్తుడు జర్పుల పరశురాం (46 )అనే వ్యక్తి కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా గత రెండు సంవత్సరాల క్రితం కుమార్తె,కుమారుడు ఖమ్మం వెళ్లి ఒక కాంపిటేషన్ పరీక్ష రాసి వస్తుండగా ఖమ్మం సూర్యాపేట హైవే మీద బైక్ ప్రమాదం జరగగా కుమారుడు సందీప్ 18 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందగా కుమార్తె సింధు 16 సంవత్సరాలు తీవ్ర గాయాలై కోమలోకి వెళ్ళింది. హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉంది కాగా తన శాశక్తుల డబ్బు చికిత్సకు ఖర్చు పెట్టడంతోపాటు దాతల సహకారంతో సుమారు 30 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. తనకు ఇప్పటికే 30 లక్షల వరకు ఖర్చు కావడం అయినా బిడ్డ పరిస్థితి కోమల్ నుంచి బయటపడకపోవడంతో ఇంకా నెలకు 50వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సి రావడంతో తీవ్ర మనోవేదనకు గురయాృడు.దీంతో ఆదివారం రాత్రి తమ కుటుంబానికి సమాచారమిచ్చి తన గ్రామ సమీపాన తాను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా గ్రామస్తులు పోలీసులు కలిసి మృతదేహాన్ని బయటికి తీసి నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పటల్ కు పోస్టుమార్టంకి తరలించారు. కాగా గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి .కుటుంబంలో ఉన్న ఇద్దరు పురుషులు మరణించడంతో ఆ చేతన స్థితిలో ఉన్న కుమార్తె భార్యకు దిక్కులేని పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కేసు నమోదు చేసుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాత్రికేయునికి పరామర్శ



కల్లూరు సూర్య న్యూస్ జూన్ 30 : మున్సిపాలిటీ పరిధిలో గల అంబేద్కర్ నగర్ కు చెందిన ప్రముఖ సీనియర్ పాత్రికేయ మిత్రులు ఉబ్బన బాబురావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి అయిన విషయం పాఠకులకు విదితమే అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రధాన అనుచరులు పోట్రు లక్ష్మయ్య ట్రస్ట్ అధినేత యర్రబోయినపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పోట్రు కిరణ్ కుమార్ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కాటేపల్లి రజనీకాంత్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి ఏనుగుల అంజి వీరు బాబురావు నివాస గృహానికి వెళ్లి అతనికి జరిగిన రోడ్డు ప్రమాదం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని వారు నమ్ముకున్న ఆ భగవంతుని వేడుకున్నారు కార్యక్రమంలో పోట్రు రామకృష్ణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- ప్రజలందరి సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలి
-ఇందిరమ్మ ఇళ్లు కోసం దశలవారీగా ఆందోళన చేపడతాం
-సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్
-సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో గండగలపాడు గ్రామస్తులు కలెక్టర్ కు వినతి
-అర్హులందరికీ ఇల్లు ఇస్తామని ఖమ్మం కలెక్టర్ హామీ



వైరా సూర్యా మేజర్ న్యూస్ః అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, లెని పక్షంలో సిపిఐ(ఎం) ఆద్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు కోసం దశలవారీగా ఆందోళన చేపడతామని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అన్నారు. సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామస్తులు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం గ్రీవేన్స లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అందరికీ ఇల్లు ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్నామని పేదలందరికీ ఐదు లక్షలకే ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడిన ఇన్నాళ్లకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు చందంగా ఆషాడ మాసం, వర్షాకాలంలో అరా కొరాగా గ్రామానికి 4 ,5 ఇళ్లు చొప్పున మంజూరు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. ఇందిరమ్మ కమిటీలు ఏకపక్షంగా వ్యవహరించి పక్షపాతంతో తమకు నచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన లిస్టు ప్రకారమే స్పెషల్ ఆఫీసర్లు ఎంక్వయిరీ చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారని దీనివలన అసలైన అర్హులకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీలు ప్రతిపాదనతో సంబంధం లేకుండా వార్డు, గ్రామ సభల్లో పబ్లిక్ గా ప్రజలందరి సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రం ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా డివిజన్ నాయకులు మచ్చా మణి, పట్టణ నాయకులు గుమ్మా నరసింహారావు, కామినేని రవి, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, దుద్దుకూరి వీరమ్మ, గొర్ల లక్ష్మయ్య, కంచం జయమ్మ, దొంతెబొయిన శ్రీదేవి, దొంతెబొయిన నాగమణి, అడవి వెంకటరమణ, మెరుగు మరియమ్మ, ధనమ్మ, కిన్నెర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు వారసత్వంగా వచ్చిన పంచరాయి భూములకు పట్టా హక్కులు కల్పించాలి.. యర్రా బాబు



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) మండల వ్యాప్తంగా దళితులకు వారసత్వముగా వచ్చిన పంచరాయి భూములకు భూభారత చట్టం ద్వారా పట్టా హక్కులు కల్పించాలని కొనిజర్ల మాజీ జడ్పిటిసి,సిపీఐ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి యర్రా బబాబు కోరారు.దళితులు ఎదుర్కుంటున్న పలు సమస్యలపై సోమవారం స్థానిక తాసిల్దార్ నారపోగు.అరుణ కు వినతి పత్రం అందించారు.దళితుల సమస్యలు ఆమెకు వివరిస్తూ గోపవరం గ్రామంలో వున్న పంచారాయి భూమిని అనేక సంవత్సరాలుగా సాగుచేసుకొని జీవిస్తున్నారని అట్టి భూములకు పూర్వీకులకు పట్టాలు పొంది వున్నారని అనంతరం వారి నుండి వారసులు సేద్యం చేసుకుంటుంన్నారని వివరించ్చారు.నేటి వరకు వారసులకి రికార్డులు బదలాయింపు కాక ఇబ్బందులు పడుతున్నారని భూభారతి లో దళితులు చేసుకున్న దరఖాస్తులను దారులను పరిశీలించి పంచారాయి భూములను వారసులకు పట్టా చేయాలని బాధితులతో కలిసి ఎమ్మార్వో కి వినతిలో వివరించ్చారు.గొడ్డిగొర్ల.శ్రీను తదితరులున్నారు.

## ప్రధాని నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం

**-ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ**

**జూలై 2న హైదరాబాదులో గల ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి**



ఖమ్మం రూరల్ మేజర్ న్యూస్ భారత దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న ప్రధాని నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ యువతకు పిలుపు నిచ్చారు . సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల డిబిఆర్ సర్కిల్లో అమెరికా భారతీయుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ప్ల కార్డులతో ఆందోళన నిర్వహించారు . తొలుత అక్కడి సిపిఐ పార్టీ కార్యాలయంలో జులై రెండున హైదరాబాదులోని అమెరికా రాయబార కార్యాలయం ముట్టడి గోడపత్రికను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ... నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తున్నాడని ఆరోపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలకు వత్తాసు పలుకుతున్నట్లు పేర్కొన్నారు . అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. 'హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి ప్రజా దుర్వినియోగ కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప, భారత దేశంలో యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని ధ్వజమెత్తారు. ట్రంప్ ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఉసికల రవి,జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి , జిల్లా కోశాధికారి కొల్లి రవి,28వ డివిజన్ అధ్యక్షుడు రెబగొండ్ల గోపి, కార్యదర్శి అక్కినపల్లి దేవయ్య, 29వ డివిజన్ అధ్యక్షుడు సన్నీ, కార్యదర్శి మిరియాల నరున్ తేజ్ , 30వ డివిజన్ కార్యదర్శి బంక అశోక్, యువజన సంఘం సభ్యులు మామిడాల కిరణ్, గుడిమెట్ల శ్రీకాంత్, సీపీఐ నాయకులు మేళ్లచెరువు గురవయ్య, లగిశెట్టి రమేష్, బుర్ర రాము, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు ఘన సన్మానం



సూర్య ప్రతినిధి ఖమ్మం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తూ, సోమవారం రిటైర్మెంటు అయినవారిని సన్మానించడం జరిగింది .1) మేహబూబ్ అలీ - ఆయిల్ మాన్, పారిశుధ్య కార్మికులు2) గంట అచ్చయ్య - 3) ఎం.గురుస్వామి 4) వోలికి గోపయ్య - 5) మాతంగి సుబ్బారావు - 6) కె. చిన్నవెంకయ్య - లు తమ సేవా వృత్తికి వీడ్కోలు పలికారు.ఖమ్మం కార్పొరేషన్ లో ఎన్నో ఏళ్లుగా తమ సేవలను అందించి, ఈ రోజున పదవీ విరమణ అవుతున్న ఆరుగురిని ఈ సందర్భంగా కార్పొరేషన్ అధికారులు ఘనంగా సన్మానించారు.కార్పొరేషన్ కు చేసిన సేవలను గుర్తుచేసుకొని పూలు, బొకేలు, మెమెంటో పదవీ విరమణ పత్రాన్ని అందించి సన్మానించారు, వారి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, అనిల్ కుమార్ కార్పొరేషన్ అధికారులు సహచర ఉద్యోగులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.రిటైర్మెంట్ అయిన ఉద్యోగులను కమిషనర్ ఆదేశాల అనుసారం గౌరవంగా ప్రభుత్వ వాహనంలో వారి యొక్క ఇంటికి పంపడం జరిగింది.

# విద్యార్థినీ విద్యార్థులకు డైరీలు బహూకరణ

కల్లూరు సూర్య న్యూస్ జూన్ 30 :



మండల పరిధి పేరువంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం డైరీల బహూకరించారు పేరువంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు దైనందినులను (డైరీ)తన తల్లితండ్రులు గొల్లమండల కోటయ్య, సంతోషం ల స్మారకార్థం హిందీ ఉపాధ్యాయులు పేరువంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులను నిర్వర్తిస్తున్న గొల్లమండల సురేష్ కుమార్ చేతుల అందించటం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన రావు తెలిపారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యలో ప్రగతిని సాధించడానికి ఈ దైనందినులు ఉపయోగపడతాయని దాత సురేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మౌలాని, శ్రీనివాసరావు, రామనాయక్, అప్పారావు,సాగర్, జానీ పాల్గొన్నారు.

## పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన నాయకుడు డివి కృష్ణ.... పోటు రంగారావు

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



పేద ప్రజల సమస్యల పరిష్కరమే కాక కార్మిక హక్కుల సాధనకై పోరాడిన వ్యక్తి డివి కృష్ణని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు.కృష్ణ 3వ వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని ఎలన్న నగర్ గ్రామంలో సోమవారం నిర్వహించారు.హాజరైన మాస్ లైన్ కార్యదర్శి రంగారావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ లో కొంతకాలంగా పనిచేసి ఎంఎల్ ప్రజాప్రంథా రాష్ట్ర కార్యదర్శిగా, 50 ఏండ్లు కొనసాగిన డివి కృష్ణ సుదీర్ఘకాలం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, కార్మిక వర్గ హక్కుల సాధన కోసం, దళితులు,ఆదివాసుల, మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు.మండల కార్యదర్శి తడకమల్ల సీతారాములు, వైరా మండల కార్యదర్శి ఎలదండి బాబు సభకు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో డి వి కృష్ణ పార్టీకి చేసిన సేవలు గురించి వివరించారు.నిజాంబాద్ జిల్లాలో బీడీ కార్మికుల కష్టాలకు తగిన ఫలితం దక్కాలని, వేతనాల పెరుగుదలకే పోరాడారని,వారికి పెన్షన్ సౌకర్యం కోసం పోరాడారని వారి పిల్లలకు విద్య, వైద్య సౌకర్యాల కోసం పోరాటం నిర్వహించారని అన్నారు. కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో భూస్వాముల దౌర్జన్యాలకు, ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడారని భూమి హక్కు కోసం పోరాడి సాధించుకున్నారని షెడ్యూల్ కులాల ప్రజలపై జరుగుతున్న అంటరానితనం, అమానుష వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడారని ఆయన అన్నారు.ఆనాడే కులాంతర వివాహాలు చేసుకున్నరని అమెరికా సామ్రాజ్యవాదం ప్రోత్సాహంతో ఇజ్రాయిల్ పాలస్తీనా, గాజా,ఇరాన్ పై మారణాయుధాలతో, బాంబింగ్ చేసి మారణ హోమాన్ని సృష్టిస్తుందని, అమాయక ప్రజలు చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణ మారణకాండను ప్రపంచ ప్రజలు నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలకు ఇస్తానని చెప్పిన ఆరు హామీలను అమలు చేయకుండా, రెండు సంవత్సరాల కాలం నుండి దాట వేసుకుంటూ వస్తుండటం ప్రజావ్యతిరేక విధానాలలో భాగంగా చూడాల్సి వస్తుందని ఆయన అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా నాయకులు సివై పుల్లయ్య, ఆవుల అశోక్ కుమార్, కోలేటి నాగేశ్వరరావు,ఎస్కే లాల్మియా, పాశం అప్పారావు, గోగుల సోములు, శివ రాపోలు కృష్ణ, గండికోట లక్ష్మణ్, మేడికొండలు, బండారు భద్రయ్య, తాళ్ళ శ్రీను, గుగులోతు శివ, కంకణాల పెద్ద వెంకటి, గోగుల వెంకన్న, గండికోట బాబు, బెజవాడ రాము, కే మరియమ్మ,లాలి, మోదుగు లాలమ్మ, సునీత, తారకమ్మ, రాపోలు శ్రీను, చీనియ, ఆలకుంట వెంకన్న, తడకమల వెంకన్న, తడకమళ్ళ రాంబాబు, తడకమళ్ల శ్రీను,కంకణాల చిన్న వెంకటి, బి రమణ,పద్మ, జయ, బక్కులాల్ సింగ్, రవి,దేవమ్మ పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు ఎన్నికల వాగ్దానాల్ని నిలబెట్టుకోవాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**

**- అట్టహాసంగా వ్యవసాయ కార్మిక సంఘం 10వ మండలం మహాసభ**

ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:

ఎన్నికల సమయంలో ప్రజలకు ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలంలోని పడమటి తండా పంచాయతీలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) 10వ మండల మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత ఏర్పాటు చేసిన సంఘం జెండాని సిపిఐ సీనియర్ నాయకుడు లక్షిరామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేళ్లచెరువు వీరబాబు బత్తిని సీతారాములు అధ్యక్షతన నిర్వహించిన సభలో దండి మాట్లాడారు... అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నిలుపుకోలేక పోతే ప్రజల నుండి భారీ ఎత్తున ప్రతిఘటన తప్పన్నారు. ఇందిరమ్మండ్లు గ్రామాల్లో సర్వే చేసిన దరఖాస్తులన్నిటికి ఇండ్లు వాళ్ళని మరియు వృద్ధుల పెన్షన్ 4000 రూపాయలు జూన్ నెల నుంచే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పచ్చి మతోన్మాద విధానాలతో దేశ ప్రజలను చీల్చే ప్రయత్నం చేస్తుంది భారతదేశంలో లౌకిక పార్టీలన్నీ ఐక్యమై మొత్తం శక్తిని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదని కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వారి ప్రయోజనాల కు మాత్రమే ఉపయోగిస్తుందని అన్నారు. అలాగే బిజెపి మతోన్మాద విధానాలతో ప్రజలను చీల్చే ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు . కావున లౌకిక శక్తులన్నీ ఏకమై మతోన్మాదాన్ని ఓడించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు . అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, జూన్ నెల నుంచి రూ. 4 వేల వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సంఘం జిల్లా ప్రధాన



కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ...

భూమి లేని వ్యవసాయ కూలీ మహిళలకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి, ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసి ఉండాలని నిబంధన పెట్టడం సరికాదన్నారు. ఆ నిబంధనను ఎత్తివేస్తే ఎక్కువ మంది వ్యవసాయ కూలీ మహిళలకు ఈ పథకాన్ని అందుకుంటారన్నారు. రైతు రుణమాఫీ లక్ష నుండి రెండు లక్షలు మాఫీ చేస్తానని ఆచరణకు వచ్చేసరికి కొద్దిమందికి మాత్రమే రద్దు చేశారన్నారు. కనుక తక్షణమే మిగిలిపోయిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర రామ్మూర్తి , సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, నాయకులు పగిళ్ల వీరభద్రం, కలింగి మోహన్రావు , వెన్నం భాస్కర్, బానోతు రామ్మూర్తి ,ఆరంపుల సైదులు, భూక్యాశంకర్ ,బొప్పి గాంధీ , కొరివి వీరన్న , మాలోత్ శంకర్, కళ్లపు వీరయ్య, తదితరులు పాల్గొన్నారు .

# కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లో...

**-రైల్వే కాలనీలోని అధ్వానంగా బురదమయంగా రోడ్లు... -రోడ్లకు ఇరువైపులా విద్యుత్తు స్తంభాలు ఉండటంతో పచ్చని చెట్లను -నరికి వేస్తున్న విద్యుత్తు సిబ్బంది..కలెక్టర్ గారు మా మొర ఆలకించండి.**

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ జూన్ 30



రాజులు మారినన రాజ్యాలు మారిన...ప్రజల తలరాతలు మాత్రం మారటం లేదు..కోట్లాది రూపాయల నిధులు రోడ్లకు సైడ్ డ్రైన్లకు అంతర్గత రోడ్లకు సిసి రోడ్లకు ఖమ్మం కార్పొరేషన్ లో కేటాయిస్తున్నప్పటికీ నిధులు విడుదలవుతున్నాయే తప్ప అభివృద్ధి మాత్రం జరగటం లేదనే విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.పేరుకు ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ నెంబర్ వన్ డివిజన్ గా ఉంది.కానీ అభివృద్ధిలో కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లోని రైల్వే కాలనీలో అంతర్గత రోడ్ల సైడ్ రైలు దుస్థితి అద్వానంగా ఉంది.ఒకపక్క రోడ్ల దుస్థితి ఆ విధంగా ఉంటే రైల్వే కాలనీలోని రోడ్లకు ఇరువైపులా విద్యుత్తు స్తంభాలు ఉండటంతో ఇండ్ల ముందు పచ్చని చెట్లు పెంచుకుంటే కరెంటుకు ఇబ్బంది అవుతుందని షార్ట్ సర్క్యూట్ జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తమ సిబ్బందిని పెట్టి ఇండ్ల ముందు ఉన్న పచ్చని చెట్లను నిర్ధాక్షణంగా నరికి వేస్తున్నారు.ఇరువైపులా ఉన్నటువంటి విద్యుత్తు స్తంభాలను ఒక వైపు మాత్రమే మార్చాలని,అదేవిధంగా ఉన్నటువంటి విద్యుత్తుస్తంభాలు తక్కువ ఎత్తులో ఉండటంతో చిన్న చిన్న చెట్లను కూడా పెంచుకునే పరిస్థితులు లేకుండా వాటి యొక్క ఎత్తును పెంచి వైర్లను పైకి లేపినట్లైతే ఇండ్ల ముందు పచ్చని చెట్లు పెంచుకునే అవకాశం ఉంటుందని,పెంచుకున్న చెట్లను విద్యుత్ అధికారులు నరికి వేస్తుండటంతో ప్రజల ఆరోగ్యాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.కొన్ని స్తంభాలు రోడ్డుకు అడ్డంగా ఉంటూ నడిరోడ్డు మీద ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు కనీసం వాటిని పరిశీలించకుండా పక్కకు తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉండటం వలన ఈ ప్రాంతంలో చెట్లు పెంచుకునే అవకాశం లేక ప్రజలు నానా రకాలుగా అనారోగ్యాలకు గురవుతున్నారు.రైల్వే కాలనీలోని ప్రధానంగా ఒకటో



నెంబర్ రోడ్డు నుంచి ఐదో నెంబర్ రోడ్డు వరకు ప్రధానంగా మట్టి రోడ్డుతో ఉండటంతో దురద మయంగా రోడ్ల దుస్థితి మారి వర్షం వస్తే ఆరుబయట కాలు పెట్టాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఈ ప్రాంతంలో ఖాళీ ప్లాట్ లో ఉన్న కొన్నిచోట్ల పరిశుభ్రత చేస్తూ చెట్లను తొలగిస్తున్నప్పటికీ మరికొన్ని చోట్ల ఉన్న ప్లాట్లు చెట్లను తొలగించకపోవడంతో చెట్లు విపరీతంగా పెరిగి అడవిని తలపించే విధంగా ఉండటంతో దురద మయంగా మారి దోమలు, పాములు ,పందులు కుక్కలు విపరీతంగా పెరిగిన చెట్ల వద్ద సంచరించటంతో ప్రజలు నానారకాలుగా భయాందోళనకు గురవుతున్నారు.అనేక మార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు కార్పొరేషన్ అధికారులకు కార్పొరేటర్లకు స్థానిక నాయకులకు ప్రజాప్రతినిధులకు ముఖ్య నాయకులకు తెలియజేసినప్పటికీ పట్టించుకునే నాధుడు లేక ఈ ప్రాంతంలో ప్రజలు రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉండటంతో నాన్న రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.ఖమ్మం కార్పొరేషన్ ఒకటో డివిజన్ పాలేరు నియోజకవర్గంలో ఉండటంతో స్వయానా రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏరియా కావటంతో ఈ ప్రాంతాన్ని మంత్రిగారు ప్రత్యేక దృష్టి సారించి కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని రోడ్లను సిసి రోడ్లుగా నిర్మించి ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ప్రజల యొక్క ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**-మంజూరు చేసిన ఇండ్లకు ఇసుకను ఉచితంగా ఇవ్వాలి, -బేస్ మట్టం పూర్తయిన ఇండ్లకు రూ. లక్ష వెంటనే ఇవ్వాలి,-రైతులు పండించిన ధాన్యం కు వెంటనే బోనస్ విడుదల చేయాలి, -పాలేరు నియోజకవర్గ సిపిఎం పార్టీ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పాలేరు సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎడవల్లి పద్మా రెడ్డి భవన్ లో మండల కమిటీ సమావేశం బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..బేస్ మట్టం పూర్తి అయిన ఇండ్లకు మొదటి విడతగా లక్ష రూపాయలు వెంటనే ఇవ్వడంతో పాటు ఇసుకను కూడా ఉచితంగా ఇవ్వాలని అన్నారు.దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే కార్మిక కర్షక సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామస్థాయి, మండల స్థాయి అన్ని వర్గాల కార్మికులు కర్షకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలలో ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ప్రకటించిన తర్వాత



ఇనుము, ఇసుక, సిమెంటు రేట్లు విపరీతంగా పెరిగాయని, ఇళ్ల నిర్మాణం కోసం ప్రకటించిన 5 లక్షల నిధులు సరిపోవని గత రేట్ల ప్రకారం ఇనుము సిమెంటును సప్లై చేయాలని , ఇసుక కూపన్లకు పరిమిత సమయం పెట్టడాన్ని తీసివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యంకు రైతుకు బోనస్ వెంటనే విడుదల చేయాలని , కౌలు రైతుల సమస్యకు పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంసన్మంతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ ( రాజు) కార్యదర్శివర్గ సభ్యులు శీలం గురుమూర్తి, గన్య నాయక్, టి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు చిట్టూరి వెంకన్న, చీర్ల రాధాకృష్ణ, గోపే వెంకన్న, జివ్వాది శ్రీను ఉపేందర్ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలలలో 50 లక్షలు సేవా కార్యక్రమాలకు ఖర్చు

**- రాబోయే కాలంలో సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు చేస్తాం**

**-అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్లా రామకృష్ణ**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో వాసవి క్ల బ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సెకండ్ క్యాబినెట్ మీటింగ్ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్లా రామకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడిచిన ఆరు నెలల్లో సేవా కార్యక్ర మాలకు 50 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. మరల జులై నుంచి డిసెంబరు వరకు మన వంతు సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టు చేయాలని సూచించారు. వాసవి క్లబ్ నెంబర్ గా ఉండి బీదవారు అయి ఉంటే మరణిస్తే 25000 దహన సంస్కరానికి అందిస్తున్నామని తెలిపారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఈ సంవత్సరంలో రెండు లక్షల నోటు పుస్తకాలు అందజేశామని తెలిపారు. రాజమండ్రిలో జరిగే మిడ్ ఖాన్ ప్రోగ్రాం... కి హాజరయే క్లబ్బు అధ్యక్షులకు 5000 రూపాయలు సరస్వతి పథకం కింద చదువుకునే పేద విద్యార్థులు పేరుమీద చెక్కులు అందజేస్తామని తెలిపారు. నేలకొండపల్లి వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు నేలకొండపల్లి స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కి స్టేషన్ అవసరాల నిమిత్తం ఇనుప బీరువాను అందజేశారు. 20 23 నేలకొండపల్లిఅధ్యక్షులు బోనగిరి రామసేసయ్య,20 20 నేలకొండపల్లి అధ్యక్షులు కొత్త క్రాంతి కిరణ్ , వనిత భక్తులం దాస్ నేలకొండపల్లి అధ్యక్షులు కొత్త నవ్య, శ్రీ కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం అధ్యక్షులు కొత్త శారదా దేవి, కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షులు మేళ్లచెరువు సర్వేశ్వరరావు,రోడ్లకి వెల్కం బోర్డులు ఏర్పాటు



చేశారు. 15 మంది పేద విద్యార్థులకు,15 మంది అంగవైకల్య నుంచి చెందిన వారికి నిత్యవసరానికి సంబంధించిన సరుకులు, 15 మంది పేద విద్యార్థులకు 16,500 ఆర్థిక సాయం ఈ ఆర్ క్లబ్ గుడ్ విలువ విజిట్ సందర్భంగా ఇంటర్నేషనల్ ఆఫీసర్ కడవెండి శోభారాణి శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా అందజేశారు .సంరక్ష పథకం కింద కనుమరులపూడి రంగారావు కి లక్ష రూపాయలు,కొత్త జనార్ధన్ రావుకి నాలుగు లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ చేతుల మీదుగా జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ ఆఫీసర్ రేగూరి హనుమంతరావు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, క్యాబినెట్ సెక్రెటరీ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ రీజియన్ చైర్మన్ జూన్ చైర్మన్ రఘు అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికా రులు,జియన్ ఛైర్మన్స్ కొత్త రమేష్,తెల్లాకుల అశోక్, జోన్ చైర్మన్ దోసపాటి ఉషారాణి,అత్తులూరి నాగలక్ష్మి,డిస్టిక్ ఆఫీసర్స్ రేగురి వాసవి,దోసపాటి చంద్రశేఖర్,షరాబు పవన్,కో త్తా కరుణ,తెల్లాకుల జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గ్రామంలో కమలాదేవి ఆసుపత్రి ప్రారంభం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్ 30) సింగరేణి గ్రామంలో సోమవారం నూతనంగా శ్రీ కమలాదేవి ఆసుపత్రి ప్రారంభించారు. డాక్టర్ రూపేష్‌కుమార్, ఎండీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆసుపత్రిని సీనియర్ వైద్యులు డాక్టర్ సామినేని రాఘవులు చేతులమీదిగా ప్రారంబించగా, కన్సల్‌టెంట్ రూమ్‌ను విద్యాన్‌విద్యాసంస్థల అధినేత తాతా శ్రీనివాసరావు ప్రారంబించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కారేపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, విద్యా, వైద్యం విస్తరిస్తుందన్నారు. వైద్యపరంగా స్పెషలిస్టు సేవలు అందుబాటులోకి రావటం శుభపరిణామన్నారు. శ్రీ కమలాదేవి ఆసుపత్రిలో వైద్య సేవలను మండల ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో సూర్యదేవర వెంకటేశ్వర్లు, బీ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్లలేని వారికోసం సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ కల్పిస్తున్నదని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వీరాస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ కారణాలు వలన పదవ తరగతి, ఇంటర్మీడియట్లో చదువు ఆపేసిన వారు మళ్లీ చదువు కొనసాగించడానికి చక్కటి అవకాశమన్నారు. జూలై 11వ తేది వరకు అడ్మిషన్? పొందవచ్చాన్నారు. పదో తరగతి చదువుకునే వారు టీసీ, బర్త్, కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫోటో, ఇంటర్ చదువుకు నేవారు పదోతరగతి మార్కుల పట్టిక, కులం, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో కూసుమంచి ఉన్నత పాఠశాలకు రావాలన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు ప్రభుత్వం గుర్తింపు ఉంటుందని, ఉన్నత చదువులు, పదోన్నతులు, ఉద్యోగాలకు కూడా అర్హత ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు కూసుమంచి సెంటర్? కో ఆర్డీనేటర్? టి. శోభన్? బాబు 9948597174 నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల పై విస్తృత ప్రచారం చేయాలి

**-యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి విస్తృత ప్రచారం చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...రానున్న స్థానిక సంస్థలలో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలే కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కు శ్రీరామ రక్ష అన్నారు. పార్టీ ని మరింత బలోపేతం చేసేందుకు వార్డుల వారీగా ఏర్పాటు చేసిన కమిటీ ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ లను భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం. రేషన్ కార్డులు ఇతరత్రా పదకాల పె ఇంటింటా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్లు వంగవీటి నాగేశ్వం రావు,మామిడి వెంకన్న,మాజీ ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, నాయకులు జాన్ రెడ్డి,వాక శ్రీనాథ్,రాంబాబు,జెర్రిపోతుల సత్యానా రాయణ, కడి యాల నరేష్,రంగయ్య,అయితనబోయిన శ్రీనివాసరావు, మోర మల్లయ్య ,కైలాస వెంకటేశ్వర్లు,గుడిబోయిన వెంకటేశ్వర్లు,సుభాన్ పాల్గొన్నారు.

# పీయంఆర్ ట్రస్టు నుంచి పలకలు,ట్యాబ్లు పంపిణీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



పీయంఆర్ ట్రస్టు నుంచి మం డల విద్యా వనరుల కేంద్రంలో పని చేస్తున్న సీఆర్పీ, సిబ్బంది లకు సోమవారం ట్యాబ్లను పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య ల చేతుల మీదుగా ఏడుగురు కు ట్యాబ్లను అందించారు.అదే విధంగా మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు,సీఆర్పీ లు,సిబ్బంది,పీయంఆర్ ట్రస్టు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ విచ్ఛిన్నానికి పాలకుల కుట్ర

## -శ్రమదోపిడి గురవతున్న స్కీమ్ వర్కర్లు..

## -సీఐటీయులో చురుకైన నాయకురాలు మహబూబీ..




సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూన్ 30)బహుళార్థక ప్రయోజనాలు కల్పిస్తున్న ఐసీడీఎస్ ను విచ్ఛిన్నానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు విమర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సింగరేణి మండల నాయకురాలు ఎస్.కే. మహబూబి సంస్మరణ సభ సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈసభలో కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐసీడీఎస్ లో శ్రమ దోపిడి జరుగుతుందని, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కరువైందన్నారు. అంగన్వాడీల హక్కులకై అంగన్వాడీలను ఐక్యపరచడంలో మహబూబీ కీలకపాత్ర పోషించిందన్నారు. క్రమశిక్షణతో అమలు చేయడంలోనూ సంఘాన్ని చీల్చి అంగన్వాడీల పోరాటాన్ని దెబ్బ కొట్టాలని కుట్రలను తిప్పి కొట్టటంలో మహబూబీ ప్రాత మరవలేనిదన్నారు. అంగన్ వాడీల సమస్యల పరిష్కారానికి అంగన్ వాడీ కార్యకర్తలకు తలలో నాలుకల వ్యవహరించిన ఎస్.కె మహబూబి జీవితం ధన్యమని కొనియాడారు. కేంద్రంలో అధికారం వెలక బెదుతున్న మోడీ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ బిల్లులుగా అమలు చూస్తున్నదని వీటికి వ్యతిరేకంగా జులై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కనీస వేతనం సంక్షేమ బోర్డు వారి హక్కుల రక్షణకై పోరాడాలని, మోడీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పకొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకుండా సమర్ధించే దోరణిలో ఉందన్నారు. వ్యతిరేకంగా కార్మికులను కూడగట్టి ముందుకు సాగాలని ఉధృతమైన పోరాటాలు నిర్వహించడమే మహబూబికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ సంస్మరణ సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి రమ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, అంగన్వాడీ యూనియన్ కామేపల్లి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నాగమణి, దుగ్గి పాపారాణి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గీ కృష్ణ, అధ్యక్షులు వజ్జ రామారావు, సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎస్.వి. నభి, కామేపల్లి మండల సిఐటియు నాయకుడు బాధావత్ శీను, రిటైర్డ్ సిడిపిఓ విజయలక్ష్మి, ఐద్వా సింగరేణి మండల కార్యదర్శి కె ఉమావతి, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు గండమల్ల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కురసం.సత్యనారాయణ, భూక్య లక్ష్మణ్, మెహబూబి భర్త ఎండి ఇస్మాయిల్, కుమారుడు దిశాదు పాషా, కుమార్తె అనిసా, రాణి, పద్మ ,జ్ఞానమ్మ, స్వరూప, భారతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు వర్క్ బుక్స్ పంపిణీ ...



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లిజూన్ 30) మండలంలోనే ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన వర్క్ బుక్స్ను సోమవారం పంపిణీ చేశారు. ఎంఈవో దుగ్గిరాల జయరాజు చేతుల మీదిగా పుస్తకాలను పాఠశాలల ఉపాధ్యాయులకు అందచేశారు. వర్క్ పుస్తకాలతో పాటు, పాఠశాలల్లోని గ్రంథాలయాలలో అవసరమైన వస్తువులను పంపిణీ చేసినట్లు ఎంఈవో జయరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఎంఎల్ డిపో ఇన్చార్జ్ మేనేజర్ గా రమేష్ నియామకం

## -ఉత్తర్వులు జారీ చేసిన ఎండి



వైరా సూర్య మేజర్ న్యూస్:-

వైరా ఐఎంఎల్ డిపో ఇన్చార్జ్ మేనేజర్ గా ఏ రమేష్ నియమితులయ్యారు ఈ మేరకు గత రెండు రోజుల క్రితం తెలంగాణ బేవరేజెస్ ఎండి హరి కిరణ్ ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఈ డిపో ఇన్చార్జ్ మేనేజర్ గా పని చేస్తున్న నారాయణ రావు సోమవారంతో పదవీ విరమణ పొందారు. ఆయన స్థానంలో హనుమకొండ వన్ ఐఎంఎల్ డిపోలో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్న ఏ రమేష్ ను వైరాకు బదిలీ చేశారు. 2016 నుండి 2018 వరకు రమేష్ వైరా ఐఎంఎల్ డిపోలో ఏవోగా విధులు నిర్వహించారు. 2015 నుంచి ఇప్పటివరకు అనేక హొదాల్లో వైరాడిపోలు పనిచేసిన నారాయణరావు మంచి పేరు తెచ్చుకున్నారు. సోమవారం రాత్రి 10 గంటల లోపు రమేష్ తన బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది.

# నిరుపేదలకు అండగా చేగువేరా భూపతి ఫౌండేషన్

## -వృద్ధాప్యంలో ఎవరూలేని అభాగ్యులకు అండగా నిలుస్తున్న సి బి ఎఫ్

## -సి బి ఎఫ్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న చైర్మన్ జి చందు

## - ఇప్పటివరకు 695 కుటుంబాలకు సహాయం అందించిన సి బి ఎఫ్



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

ఆపత్కాలంలో నిరుపేద కుటుంబాలకు ఆపన్న హస్తంగా నిలుస్తుంది ఆ సంస్థ. వృద్ధాప్యంలో చూసేవారు ఎవరు లేక బాధపడుతున్న ఆకలితో అలమటిస్తున్న అటువంటి వారికి మేమున్నామంటూ ముందుకు వచ్చింది చేగువేరా భూపతి ఫౌండేషన్ .తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు, సుబ్లేడు గ్రామలలో చేగువేరా భూపతి ఫౌండేషన్ (సి బి ఎఫ్) చైర్మన్ జి. చంద్రశేఖర్ ద్వారా సోమవారం ఆకలితో అలమటిస్తున్న 12మంది నిరుపేద కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందించడం జరిగింది.. ఇప్పటి వరకు ఇలాంటి నిరుపేద కుటుంబాలకు695 మందికి సహాయం అందించడం జరిగింది. నిరుపేద కుటుంబాలను గుర్తించి నాణ్యతతో కూడిన పదహైదు రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేసిన చేగువేరా భూపతి చైర్మన్ జి చందు మీరు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఇంకా ఇలాంటి కార్యక్రమాలు వేలలో కాదు లక్షల్లో చేయాలని మీలా దానం చేసే వారికి ఆరోగ్యం ఐశ్వర్యం కల్పించాలని మీ నుండి సాయం పొందిన వారు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమములో పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ చావా వెంకటేశ్వర్లు మరియు లక్చరర్స్ %ు% జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి మరియు గ్రామ మాజీ సర్పంచ్ అంగడి వీరయ్య, రైతులు మహిళలు, యువకులు, సి బి ఎఫ్ బృందం ఘంటా భీమయ్య, సింగర్ కొమ్ము రమేష్%ు% అజిత, గోపోజు సుధాకర్, జి.రాధిక గంట రవి,గుగ్గిళ్ళ భూపతి రావు, హరిత శ్రీ ,తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమం...




కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో వ్యవసాయ రైతు కంచర్ల సుధీర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సోమవారం వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సాగు ద్వారా కలిగే అధిక లాభాల గురించి గ్రామంలోని రైతులకు వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సరిత, ఏవో వాణి, ఏఈఓ సౌమ్య ఆర్టికల్చర్ అధికారి అపర్ణ, ఆయిల్ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్,గ్రామ రైతులు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.